

నిర్భయమైన కొత్త నిజంరూపం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY వసంతాల ఆవిర్భావము 2004-2026

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 17-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 201 రూ॥ 6.00



భీఖీ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

సంస్కరణల శిల్పి సీవీ ఆనంద్!

Exclusive

22 ఏళ్లకే తొలి ప్రయత్నంలో ఐపీఎస్ సాధించిన మేధావి


నక్సల్స్ కోటల్లో ఉక్కుపాదం.. పోలీసింగ్‌లో ఆధునిక సంస్కరణల శిల్పి

- మూడు కమిషనరేట్ల సారథిగా రికార్డు
- సాంకేతికతతో పోలీసింగ్‌కు కొత్త రూపం
- మూడున్నర దశాబ్దాల ప్రస్థానంలో అడుగడుగునా సరికొత్త ముద్ర
- ఈ-చలాన్, 'షీ టీమ్స్', 'హెచ్-న్యూ'లతో దేశానికే ఆదర్శంగా నిలిచిన దార్శనికుడు
- ఏఎస్పీ నుండి రాష్ట్ర పోలీసు దళాధిపతి (డీజీపీ) వరకు...
- తెలంగాణ పోలీసు బాస్‌గా నవశకం













హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీ.వి. ఆనంద్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి రాష్ట్ర పోలీసు శాఖలో సరికొత్త ఉత్తేజం కనిపిస్తోంది. సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు, ప్రజలకు మరింత జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించే దిశగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్నాయి.శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేని వైఖరిని ప్రదర్శిస్తూనే, సామాన్య ప్రజలకు పోలీసు స్టేషన్లను మరింత చేరువ చేసేందుకు ఆయన ప్రత్యేక చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్‌లో అధికారులు ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండాలనే నిబంధనను అమలు చేస్తున్నారు. దీనివల్ల ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశం కలిగింది. అంతేకాకుండా, శాఖలో అటాచ్‌మెంట్ విధానాన్ని రద్దు చేసి, సిబ్బందిని పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి విధులకు కేటాయించడం ద్వారా నేర నియంత్రణను మరింత బలోపేతం చేశారు.పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు డీజీపీ సీ.వి. ఆనంద్ వినూత్న ప్రణాళికను అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్‌లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన 'సైబర్ సోల్జర్స్' ఉండేలా చర్యలు తీసుకున్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో వీరికి రెండు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇప్పించి, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దారు. మహిళలు మరియు చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఇటీవల గచ్చిబౌలిలో నూతన 'భరోసా' కేంద్రాన్ని ప్రారంభించారు. బాధితులకు ఒకే చోట వైద్య, న్యాయ, మానసిక సహాయం అందేలా ఈ కేంద్రం పనిచేస్తోంది. మరోవైపు, దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ గ్రేహౌండ్స్ దళాల సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు రాజేంద్రనగర్‌లో అత్యాధునిక 'ఎస్‌పీఎస్ ఓడా షూట్ హౌస్' ఫైరింగ్ రేంజ్‌ను కూడాఆయన ప్రారంభించారు. శాఖలో క్రమశిక్షణకు పెద్దపీట వేస్తూ, అవినీతికి పాల్పడే వారు ఏ స్థాయి వారైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదే సమయంలో, పోలీసు సిబ్బంది మనో స్థైర్యాన్ని పెంచేందుకు పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేసిన కృషికి అంతర్జాతీయ స్థాయిలో 'వరల్డ్ పోలీస్ సమ్మిట్' అవార్డు అందుకున్న సీ.వి. ఆనంద్, ఇప్పుడు డీజీపీగా తెలంగాణ పోలీసు శాఖను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు.



సరెండర్ మావోయిస్టుల అయిన వారికి ఆర్థిక సాయం, సామాజికంగా స్థిరపడేందుకు సహకారం అందిస్తున్న డీజీపీ సీవీ ఆనంద్







చదువులో టాపర్, క్రీడల్లో ఛాంపియన్

విధి నిర్వహణలో నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీ.వి. ఆనంద్. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన, నేడు తెలంగాణ పోలీసు దళానికి అధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థి దశ నుండి నేటి వరకు ఆయన సాగించిన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం కుంట్లూరు గ్రామానికి చెందిన చామ దామోదర్ రెడ్డి (ఐఎఫ్ఎస్ అధికారి), యశోదా దేవి దంపతులకు 1968 జూన్ 5న హైదరాబాద్‌లో సీ.వి. ఆనంద్ జన్మించారు. ఐదుగురు కుమారుల్లో ఆయన అందరికంటే చిన్నవారు. తల్లిదండ్రులు చదువుకు ఇచ్చిన ప్రాధాన్యతతో ఆయన బాల్యం నుంచే ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్‌లోని విద్యారణ్య హైస్కూల్, ఆ తర్వాత బేగంపేటలోని ప్రతిష్ఠాత్మక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదివారు. 10వ తరగతిలో క్లాస్ టాపర్‌గా నిలిచారు. నిజాం కళాశాలలో బీఏ (మ్యాథ్స్, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్) పూర్తి చేసి, అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల నుండి ఎంఏ (ఎకనామిక్స్)లో గోల్డ్ మెడల్ సాధించారు.

క్రికెట్ అంటే ప్రాణం

విద్యార్థి దశలో సీ.వి. ఆనంద్‌కు క్రికెట్ అంటే ఎంతో ఇష్టం ఉండేది. కేవలం అభిరుచిగానే కాకుండా, ఆయన ప్రొఫెషనల్ స్థాయిలో క్రికెట్ ఆడారు. హైదరాబాద్ అండర్-19, అండర్-22 జట్లకు ప్రాతినిధ్యం వహించడంతో పాటు, భారత అండర్-19 జట్టు తరపున ఇంగ్లాండ్ పర్యటనకు కూడా వెళ్లారు. అయితే, తదుపరి స్థాయి ఎంపికల్లో అవకాశాలు తగ్గటిలో చేజారడంతో, తన దృష్టిని సివిల్ సర్వీసెస్ వైపు మళ్లించారు.క్రికెట్ మైదానంలో చూపిన పట్టుదలను చదువుపై పెట్టి, రోజుకు 11 నుండి 12 గంటల పాటు కఠోర సాధన చేశారు.

తొలి యత్నంలోనే సివిల్స్ విజేత

1990లో తన మొదటి ప్రయత్నంలోనే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఆల్ ఇండియా 147వ ర్యాంక్ సాధించి, 22 ఏళ్ల చిన్న వయసులోనే ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. సర్దార్ వల్లభా య్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ సమయంలోనూ అథ్లెటిక్స్‌లో బంగారు పతకాలు,బీఎస్ఎఫ్ అకాడమీలో 'బెస్ట్ ఫైరర్' అవార్డు అందుకున్నారు. కెరీర్ తొలి 9 ఏళ్ల వరంగల్, బె ల్లంపల్లి, నిజామాబాద్ వంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసి, ఎన్నో ఆపరేషన్లను ముందుండి నడిపించారు. ఈ సేవలకు 'పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ' అందుకున్నారు.హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా ఈ-చలాన్ వ్యవస్థను ప్రవేశపెట్టడం, హుస్సేన్‌సాగర్ వద్ద ఆత్మహత్యల నివారణకు 'లేక్ పోలీస్' ఏర్పాటు చేయడం, మరియు సైబరాబాద్ కమిషనర్‌గా మహిళల భద్రత కోసం 'షీ టీమ్స్' రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.సీఐడీ, ఎక్సైజ్ డైరెక్టర్, విజయవాడ కమిషనర్, ఏసీబీ డీజీ, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేశారు. రెండుసార్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసి, మాదకద్ర వ్యాల నియంత్రణకు చేసిన కఅషికి 2025లో దుబాయ్‌లో 'వరల్డ్ పోలీస్ సమ్మిట్' అవార్డు అందుకున్నారు. అనంతరం 2026 మే 1న తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించి, ఆధునిక సాంకేతికతతో పోలీసు శాఖను ముందుకు నడిపిస్తున్నారు.



నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో...

నేడు ఆధునిక సాంకేతికతతో తెలంగాణ పోలీసు శాఖను ముందుకు నడిపిస్తున్న డీజీపీ సీ.వి. ఆనంద్, తన పోలీసు ప్రస్థానపు తొలి రోజుల్లో అడవుల్లో నక్సలైట్లతో ముఖాముఖి పోరాడిన ధీశాలి. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, తన సర్వీసులోని మొదటితొమ్మిదేళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసి, శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారు.శిక్షణ అనంతరం ఆనంద్ తన తొలి పోస్టింగ్‌ను వరంగల్ రూరల్ సబ్-డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా ప్రారంభించారు. 1990వ దశకంలో నక్సలిజం తీవ్రస్థాయిలో ఉన్న వరంగల్, బెల్లంపల్లి (ఆదిలాబాద్), నిజామాబాద్ వంటి అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ఆయన పనిచేశారు.కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి దట్టమైన అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్లలో స్వయంగా పాల్గనడం ఆయన ప్రత్యేకత. నిజామాబాద్ జిల్లా ఎస్పీగా పనిచేసిన కాలంలో నక్సల్స్ కదలికలను కట్టడి చేయడానికి పక్కా ప్రణాళికలతో అనేక హై-రిస్క్ ఆపరేషన్లకు నాయకత్వం వహించారు. అనేక ఎదురుకాల్పుల ఘటనల్లో ప్రాణాలకు తెగించి పోరాడి, నక్సల్స్ దళాల పట్టును సడలించడంలో కీలక పాత్ర పోషించారు. నక్సలిజాన్ని కేవలం తుపాకీతోనే కాకుండా, వ్యూహాత్మకంగా ఎదుర్కోవాలని ఆయన భావించారు.నక్సలైట్లకు ఆయుధాలు, పేలుడు పదార్థాలు అందే రహస్య సరఫరా గొలుసులను గుర్తించి, సమూలంగా ఛేదించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత అజ్ఞాతవాసం వైపు ఆకర్షితులు కాకుండా వారిని చైతన్యపరిచి, జనజీవన స్రవంతిలోకి తీసుకురావడంలో విశేష కృషి చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అత్యంత ప్ర మాదకరమైన

మిగతా 10వ పేజీలో



నిజాన్ని నిర్భయంగా నిష్పక్షపాతంగా

22 ND ANNIVERSARY

నేటి ధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 17-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 201 రూ॥ 6.00






భీఖీ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

C.V. Anand: The Architect of Reforms!




A brilliant mind who secured IPS on his first attempt at the age of 22.

- An iron-fisted approach against Naxalite strongholds
- a visionary behind modern policing reforms.
- Holds the record of having led three different Commissionerates.
- Redefining policing through the integration of technology.
- Leaving a distinct, innovative mark at every stage of a three- and-a-half-decade-long career.
- A visionary whose initiatives—such as e-Challan, 'SHE Teams,' and 'H-NEW'—have become benchmarks for the entire nation.
- From ASP to the state's top police officer (DGP)...



• A new era begins under his leadership as the Telangana Police Chief.



Hyderabad, Neti Dhathri : Ever since senior IPS officer C.V. Anand assumed charge as the Director General of Police (DGP) of Telangana, a renewed sense of energy has permeated the state police force. His decisions—focused on leveraging technology and ensuring greater accountability in public service—have garnered widespread acclaim. While maintaining an uncompromising stance on the maintenance of law and order, he has also taken specific measures to make police stations more accessible to the common public. He has mandated that officers at every police station in the state must be available to the public daily between 3:00 PM and 5:00 PM. This initiative has provided complainants with the opportunity to voice their grievances directly to the officials. Furthermore, the department has strengthened crime control by abolishing the 'attachment' system—a practice where personnel were assigned to roles outside their primary duties—and reallocating all staff to full-time field operations. To curb the rising incidence of cybercrime, DGP C.V. Anand is implementing an innovative strategy: every police station in the state will now have specially trained 'Cyber Soldiers.' Under the aegis of the Cyber Security Bureau, these personnel have undergone a two-month intensive training program, creating a system designed to ensure immediate justice for victims. Prioritizing the safety of women and children, a new 'Bharosa' center was recently inaugurated in Gachibowli; this facility provides victims with medical, legal, and psychological support, all under one roof. Additionally, to further enhance the capabilities of the Telangana Greyhounds—a force that serves as a national benchmark—he inaugurated a state-of-the-art 'SPS ODA Shoot House' firing range in Rajendranagar. Emphasizing strict discipline within the department, he has made it clear that anyone engaging in corruption—regardless of their rank—will face severe action. Simultaneously, he has focused on accelerating the processing of long-pending promotions to boost the morale of the police force. Notably, C.V. Anand previously received an award at the international 'World Police Summit' for his efforts in controlling drug-related crimes during his tenure as the Commissioner of Police for Hyderabad. As DGP, Anand is now working to make the Telangana Police department the best in the country.

A Topper in Academics, a Champion in Sports

C.V. Anand, the Director General of Police (DGP) of Telangana State, stands as a shining example of commitment to duty. Beginning his career as a 1991-batch IPS officer, he now serves as the head of the Telangana Police force, inspiring many along the way. His journey—from his student days to the present—is truly remarkable. Born in Hyderabad on June 5, 1968, C.V. Anand is the youngest of five sons of Chama Damodar Reddy (an IFS officer) and Yashoda Devi, who hail from Kuntlur village in the Hayathnagar mandal of Ranga Reddy district. Encouraged by the importance his parents placed on education, he demonstrated exceptional talent from a young age. He attended Vidyaranya High School in Hyderabad, followed by the prestigious Hyderabad Public School in Begumpet, where he emerged as the class topper in the 10th grade. He completed his B.A. (Mathematics, Economics, and Statistics) at Nizam College and later earned a gold medal in M.A. (Economics) from the College of Arts at Osmania University.

A Passion for Cricket

During his student years, C.V. Anand had a deep passion for cricket. It was more than just a hobby for him; he even played the sport at a professional level. In addition to representing the Hyderabad Under-19 and Under-22 teams, he also toured England as part of the India Under-19 squad. However, after narrowly missing out on selection for the next level, he shifted his focus toward the Civil Services. Channeling the same determination he had shown on the cricket field into his studies, he engaged in rigorous preparation, dedicating 11 to 12 hours a day to his academic pursuits.

A Civil Services Success in the Very First Attempt

In 1990, in his very first attempt, he secured an All-India rank of 147 in the UPSC Civil Services Examination and was selected for the Indian Police Service (IPS) at the young age of 22. During his training at the Sardar Vallabhbhai Patel National Police Academy, he won gold medals in athletics and received the 'Best Firer' award at the BSF Academy. For the first nine years of his career, he served in Maoist-affected areas such as Warangal, Bellampalli, and Nizamabad, where he led numerous operations from the front—a contribution for which he was awarded the 'Police Medal for Gallantry.' As the Additional Commissioner of Police (Traffic) in Hyderabad, he introduced the e-challan system and established the 'Lake Police' unit to prevent suicides at Hussain Sagar Lake. Later, as the Commissioner of Police for Cyberabad, he played a pivotal role in conceptualizing and implementing 'SHE Teams' to ensure the safety of women. He has served effectively in various capacities, including in the CID, as Director of Excise, Commissioner of Police for Vijayawada, Director General of the Anti-Corruption Bureau (ACB), and Special Chief Secretary to the Home Department. Having served twice as the Commissioner of Police for Hyderabad, he was honored with an award at the 'World Police Summit' held in Dubai in 2025 for his significant efforts in controlling drug abuse. Subsequently, he assumed charge as the Director General of Police (DGP) of Telangana State on May 1, 2026, and is leading the police department forward by leveraging modern technology.

In Naxal-affected areas...

DGP C.V. Anand, who is currently leading the Telangana Police force by leveraging modern technology, is a courageous officer who, in the early days of his career, fought Naxalites face-to-face in the forests. A 1991-batch IPS officer, he spent the first nine years of his service working in regions of the then-undivided state that were severely affected by Naxalism, leaving a distinct mark on the maintenance of law and order. Following his training, Anand's first posting was as the Assistant Superintendent of Police for the Warangal Rural sub-division. During the 1990s—a period when Naxalism was at its peak—he served in highly volatile areas such as Warangal, Bellampalli (Adilabad), and Nizamabad. Rather than remaining confined to an office, he distinguished himself by personally participating in combing operations alongside his personnel in dense forests. During his tenure as the Superintendent of Police for Nizamabad district, he spearheaded several high-risk operations, backed by meticulous planning, to curb the movements of Naxalites. Risking his life in numerous encounters, he played a pivotal role in weakening the grip of Naxalite groups. He believed that Naxalism should be countered not merely with guns, but through a strategic approach. He identified and completely dismantled the clandestine supply chains that provided weapons and explosives to the Naxalites. He also made significant efforts to steer the youth in rural areas away from the path of insurgency, raising their awareness and integrating them into the mainstream of society. In recognition of his extraordinary courage—demonstrated during high-risk operations where he risked his own life in the line of duty—the Government of India honored him in 2002 with the highly prestigious 'President's Police Medal for Gallantry.' This honor, bestowed upon only a select few within the police force, stands as a testament to his exceptional fighting spirit. Having fought against Naxalism as a young officer on the ground, C.V. Anand—now serving as the State Director General of Police (DGP)—has not only transformed Telangana into a 'zero-Naxal state' but is also actively working toward the rehabilitation of surrendered Maoists.

An Architect of Reforms

Scientific rigor in criminal investigation, transparency in administration, and the use of technology to bridge the gap with the public—these three elements define the working style of senior IPS officer C.V. Anand. Having served in various key positions, he has left an indelible mark on every department he has led, earning him the reputation of an "architect of reforms." Many of the innovative systems he introduced now serve as models for other states across the country. During his tenure as Additional Commissioner of Police (Traffic) in Hyderabad (2010–2012), he pioneered the integration of modern technology into traffic management—a first in India. He paved the way for transparency by introducing the 'e-challan' system, which enables the detection of traffic violations and the imposition of fines without the need for direct human intervention. To prevent suicides at Hussain Sagar Lake, he established a dedicated 'Lake Police' unit, saving numerous lives. He also leveraged dedicated FM radio services and social media platforms to provide real-time traffic updates to the public.

'SHE Teams': Ensuring Safety for Women

Upon taking charge as the Commissioner of Police for Cyberabad in 2014, C.V. Anand played a pivotal role in conceptualizing and establishing

Continued on Page 10



నేటిధాత్రి®

నిజాన్ని నిర్భయంగా రాస్తున్న పత్రిక

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 17-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 201 రూ॥ 6.00







భీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888

రేవంత్ రాజకీయం

ద్విపాత్రాభినయం?

- ఢిల్లీ వెళ్లి గర్జించినా, హైదరాబాద్ లో గాండ్రించినా రేవంత్ రాజకీయం వేరే లెవల్?
- అధికారికంగా ప్రధాని మోడీని కలుస్తున్నారు?
- రాజకీయంగా రాహుల్ ను నిలబెట్టే ప్రయత్నం బలంగా చేస్తున్నాడు?
- కాంగ్రెస్ మీద గట్టిగా పట్టు సాధించారు?
- మంత్రులందరినీ కంట్రోల్ లో పెట్టుకున్నారు?
- ఎదురు లేని రాజకీయం చేస్తున్నారు?
- అసమ్మతి కి తావులేని పాలన సాగిస్తున్నారు?
- బిఆర్ఎస్ మీద కోపం, బిజేపితో కనిపించని దోస్తీ హస్తం అందిస్తున్నారు?



- రాష్ట్రం కోసం రేవంత్ పడుతున్న కష్టం!
- రాష్ట్రం కోసం కేంద్రం తో సఖ్యత?
- రాజకీయంగా బీజేపీ మీద విమర్శల వాత?
- ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి పక్ష నేత రాహుల్ కు ప్రాధాన్యత?
- అధికారికంగా కాంగ్రెస్ కు ఎనలేని గౌరవ మర్యాద?

రాహుల్ కు నమ్మకంగా , మోడీకి విశ్వాసంగా రేవంత్ రాజకీయం?

- కేంద్ర బిజెపి పెద్దలతో చెట్టా పట్టాల్?
- తెలంగాణ బిజెపి తో సమయాన్ని బట్టి కారాల్, మిరియల్?
- ఈ తరహా రాజకీయం గతంలో ఎవరూ చేయలేదు?
- ఇలాంటి రాజకీయం ఉంటుందని ఎవరూ ఊహించింది కాదు?

హైదరాబాద్, నేటిధాత్రి:

నటనల్లో ద్విపాత్రాభినయాలు చూసి ఆశ్చర్య పోతుంటాం. కాని రాజకీయాల్లో కూడా ప్రజలు నమ్మలేని విధంగా ఊహకలందకుండా వేసే అడుగులు తెలియకుండా చేయగల నాయకుడు కూడా వున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి తన ఎత్తులు, వ్యూహాలు ఎవరికీ అందకుండా చూసుకుంటున్నారు. ప్రత్యర్థులను ముప్పు తిప్పలు పెట్టే రాజకీయాలు సాగిస్తున్నారు. ఒక రకంగా రాజకీయాల్లో కూడా ద్విపాత్రాభినాయలు చేయొచ్చని నిరూపిస్తున్నారు. గతంలో ఏ నాయకుడిలో కూడా కనిపించని విశేషమైన రాజకీయాలు చూపిస్తున్నారు. ఉద్దండులైన నాయకులు కూడా ఇలాంటి రాజకీయాలు సాధ్యమా? అని పించేలా కొత్త రతం రాజకీయాలు చూపిస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన ముఖ్యమంత్రిగా వున్నప్పటికీ ఎక్కడా బిజేపి నుంచి విమర్శలు ఎదుర్కొండా మూడేళ్లపాటు పాలనసాగించడం అంటే అంత ఆశామాషీ కాదు. పైగా సమయం దొరికినప్పుడు బిజేపి నాయకుల మీద ఎంత పెద ఆరోపణలైనా చేస్తూనే మళ్లీ బిజేపి పెదలతో సాన్నిహిత్యంగా వుంటున్నారు. అటు కాంగ్రెస్‌మార్కు రాజకీయాలు సాగిస్తూనే మరో వైపు అధికారికంగా కాంగ్రెస్ రాజకీయాలను పండిస్తున్నారు. ఏక కాలంలో రెండురకాల పాత్రలు పోషిస్తూ వస్తున్నారు . రాష్ట్ర రాజకీయాలను ఉద్దండులు కూడా ఊహించంత వేగంగా నిర్వహిస్తున్నారు. ఏక కాలంలో అటు కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో ప్రతిపక్షనేత రాహుల్‌కు నమ్మకమైన రాజకీయాలు సాగిస్తున్నారు. ప్రభుత్వ పరంగా అటు ప్రదాని మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. దాంతో మూడేళ్లయినా సరే ప్రధాని నుంచి మొదలు, ఏ బిజేపి నాయకుడు కూడా రేవంత్‌ను వేలెత్తిచూపడం లేదు. పైగా రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను కూడా బిజేపి నేతలు ఒక్కరు కూడా ప్రశ్నించడం లేదు. అంతలా సొంత పార్టీ, కేంద్రంలో అధికార పార్టీ విశ్వసనీయతతో రేవంత్ సాగుతున్నారు. ఇటు రాష్ట్రంకోసం కష్టపడుతున్నారు. తనమార్కు రాజకీయం చూపిస్తున్నారు. అలాగే పాలనలో తన దైన ముద్ర వేయాలని అనుకుంటున్నారు. భవిష్యత్తులో ప్రజలు గుర్తుంచుకునేలా ప్రగతిని సాగించాలని అనుకుంటున్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ అనగానే టక్కున అందరూ గుర్తు చేసుకునే పేరు చంద్రబాబు. అలాగే సిఎం. రేవంత్‌రెడ్డి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేలా కొన్ని ప్రాజెక్టులు చేపడుతున్నారు. అటు ఫోర్త్ సిటీ నిర్మాణం శరవేగంగాసాగుతోంది. పెట్టుబడుల స్వర్గదామంగా ఫోర్త్ సిటీ సాగేలా అభివృద్ధి జరుగుతోంది. మరో వైపు మూసీ పునర్దరణ, సుందీరీకరణ కూడా మరో వైపు చకచకా సాగుతోంది. నిజానికి ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి చేస్తే మాత్రం చరిత్రలో రేవంత్‌రెడ్డి నిలిచిపోతారని చెప్పడంలో సందేహం లేదు. ఎందుకంటే సైబరాబాద్‌నిర్మాణం నేనే చేశారని చంద్రబాబు ఎలా చెప్పుకుంటారో ఫోర్త్ సిటీ నిర్మాణం నా మానస పుత్రికే అని రేవం త్ చెప్పుకునే అవకాశం వుంటుంది. పైగా తెలంగాణలో భూముల రక్షణ , కాలుష్యరహిత నగర నిర్మాణం, చెరువులకు పునురుజ్జీవం తేవడం వంటి అనేక అంశాలు రేవంత్‌ను భవిష్యత్తు గుర్తు చేసుకునేలా వుంటుందని అంటున్నారు. వీటన్నింటిలో కేంద్రం నుంచి ఎలాంటి అవరోధాలు కలగకుండా, కేంద్ర పెద్దలు ఎక్కడా జోక్యం చేసుకోకుండా జాగ్రత్తపడుతున్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఇప్పటి వరకు 83 సార్లు డిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలను కలిశారు.పలు అభివృద్ధి ప్రాజెక్టులకు అనుమతులు సాధించుకున్నారు. ఇలా కేంద్రంతో సఖ్యతతో వున్నట్లు కనిపిస్తూనే మరో వైపు కేంద్రం మీద విమర్శలు ఎక్కుపెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ తరువున జరుగుతున్న ప్రజా పోరాటాల్లో పాలుపంచుకుంటున్నారు. కీలక భూమిక పోషిస్తున్నారు. కేంద్రాన్ని తూర్పార పడుతున్నారు. డిల్లీ వేదికగా సాగిన ఉద్యమాల్లోనూ ముందు వరసులో వుంటూ కేంద్రానికి వ్యతిరేకింగా పోరాటం సాగిస్తున్నారు. పార్టీ పరంగా వచ్చే సరికి కాంగ్రెస్ పార్టీ నాయకుడికా బిజేపిని నిలదీస్తున్నారు. కేంద్రం పాలసీలపై నిప్పులు చెరుగుతున్నారు. అదే సమయంలో బిజేపితో ప్రభుత్వ పరంగా సఖ్యత ప్రదర్శిస్తున్నారు. ప్రధాని మోడీ కూడా ఏ ఒక్క నాడు రేవంత్ రెడ్డిని విమర్శకుండా చూసుకుంటున్నారు. ఇదిలా వుంటే రాష్ట్ర ప్రభుత్వ అదికారిక కార్యాక్రమంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పాలు పంచుకునేలా చేశారు. ఆ కార్యక్రమకం మొత్తం రాహుల్ గాంధీని సెంటర్ ఆప్ అట్రాక్షన్ చేశారు. రాహుల్‌కు ఎనలేని గౌరవాన్ని అందిస్తూ వస్తున్నారు. మరునాడే మళ్లీ ప్రధాని మోడీని కలిసి రాష్ట్ర సమస్యలు వివరించారు. ఎలినినో నుంచి రాష్ట్రాన్ని కాపాడలని కోరారు. తెలంగాణకు సుమారు 30కోట్లు కావాలని నివేదికలు ప్రధాని మోడీకి అందించారు. ఇలా అటు పార్టీని ఇటు కేంద్రాన్ని కూడా తన దైన శైలి రాజకీయం సాగిస్తున్నారు. మరో వైపు పార్టీ మీద పూర్తి పట్టు సాదించారు. అటు పార్టీ అయినా, ఇటు ప్రభుత్వమైనా తన కనుసన్నల్లో పనిచేసేలా చేసుకున్నారు. ఒకప్పుడు ఎంత పెద్ద ముఖ్యమంత్రి అయినా సరే నాయకులు పార్టీ పెద్దల ముందుకు చిట్టాలు విప్పేందుకు డిల్లీకి వెళ్లేవారు. ముఖ్యమంత్రులను కూడా ముప్పు తిప్పలు పెట్టేవారు. అసమ్మతి నేతలుగా ముద్రలున్న నాయకుల తమ పెత్తనాన్ని సాగించేవారు. కాని ఇప్పుడు ఏ నాయకుడు సిఎంకు తెలియకుండా డిల్లీ గడప తొక్కే పరిస్థితి లేదు. అదిష్టానం వద్దకు వెళ్లే అవకాశమే లేదు. వెళ్తే మంత్రులైనా, ఇతర నాయకులైనా సరే కేవలం సిఎం. రేవంత్‌తో వెళ్లడం తప్ప సొంతంగా వెళ్లి రాజకీయంచేసే పరిస్థితి లేదు. కేంద్ర పెద్దలను కలిసి మాట్లాడే వెసులు బాటు లేదు. ఇంతలా పార్టీని కట్టడి చేయడంలో కూడా దేశంలోని ఏ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రులు లేరు. కర్నాకటలో సిఎంగా సిద్దరామ య్య వున్నంత కాలం రెండు వర్గాలు నడిచేవి. ప్రస్తుత సిఎం. డికే.శివకుమార్ ప్రత్యేక వర్గాన్ని కలిగి వుండేవారు. సిద్దరామయ్య చేసే పనులపై డికే. శిమకుమార్ అవసరాన్ని బట్టి ప్రశ్నిస్తూ వుండేవారు. కాని తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డి సిఎం. అయిన తర్వాత ఆయనపై ఏ ఒక్క నాయకుడు మాట్లాడింది లేదు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నించిన వారు లేరు.ఒక రకంగా సిఎం. రేవంత్‌రెడ్డి ఎదురులేని రాజకీయం చేస్తున్నారు. తిరుగులేని పాలన సాగిస్తున్నారు. అసలు అసమ్మతికి తావు లేకుండా చూసుకుంటున్నారు. అంతా తానై నడిపిస్తున్నారు. ఇక బిఆర్ఎస్ మీద కోపంతో, బిజేపితో కనిపించని స్నేహం సాగిస్తున్నారు. అదే సమయంలో బిజేపితో స్నేహబంధాన్ని కూడా కొనసాగిస్తున్నారు. పార్టీ మీద ఆ ప్రభావం పడకుండా చూసుకుంటున్నారు. కేంద్ర బిజేపితో చెట్టా పట్టాల్ వేసుకొని తిరిగినా ప్రశ్నించలేని రాజకీయాన్ని నిర్మించుకున్నారు. రాష్ట్ర బిజేపి నేతలను త్రిశంకు స్వర్గంలో పెట్టేశారు. అవసరాన్ని బట్టి బిజేపి మీద కారాలు మిరియాలు నూరినా బిజేపి నేతలు స్పందించలేని రాజకీయ తంత్రాన్ని సాగిస్తున్నారు. ఇది గతంలో ఏ నాయకుడికి తెలియని అద్భుతమైన రాజకీయాన్ని నెరుపుతున్నారు. రాజకీయాలకు కొత్త పాఠాలు నేర్పుతున్నారు. ఈ తరహా రాజకీయం గతంలో ఎవరూ చేయలేదు. చేయాలని ప్రయత్నించినా సాగలేదు. ఇలాంటి రాజకీయంకూడా ఒకటి వుంటుందని గత కాంగ్రెస్ నాయకుల ఊహలకు కూడా అందని రాజకీయం చేస్తూ తనదైన పాత్రను కొత్తగా చూపిస్తున్నారు. అంతెందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలు అనేవి కాంగ్రెస్ పార్టీని అదికారంలోకి తీసుకొచ్చేలా చేశాయి. వాటి అమలుపై ఆదిలోనే నీలి నీడలు కలిగేలా చేశారు. ఖజానాలో రూపాయి లేదని తేల్చేశారు. అంటే ప్రజలు ఆ హమీలను మర్చిపో యేలా చేశారు. వాటిని ప్రశ్నించకుండా ముందే చేతులెత్తేశారు. దాంతో ప్రజల నుంచి వాటిమీద చర్చ లేకుండా రాకుండా చూసుకుం టున్నారు. ప్రతిపక్షాలు కూడా ఆరు గ్యారెంటీల మాట్లాడకుండా ఆధిపత్యరాజకీయం చేస్తున్నారు. ఎందుకంటే రా జకీయ పార్టీలు రాజకీయం ఎలా చేయాలో, చేస్తాయో అసలైన నాయకత్వం చూపిస్తున్నారు. కొత్త రకం రాజకీయాలను పరిచయం చేస్తున్నారు. నిజంగా ఏక కాలంలో ఇలా అనేక రకాల వైవిధ్యభరితమైన రాజకీ యాలు చూపించడం ఎవరి వల్ల కాలేదు. ఒక్క రేవంత్ రెడ్డి వల్ల ఇలాంటి రాజకీయాలు ఎవరి వల్ల సాధ్యం కాదని నిరూపిస్తున్నారు. మూడేళ్ల పాలన ముగించేశారు. వెయ్యిరోజుల పాలన పూర్తిచేసుకున్నారు.





నేటిధాత్రి

22ND ANNIVERSARY

నిజాన్ని నిర్భయంగా నిష్పక్షపాతంగా

తెలుగు వార్త పత్రిక

వసంతాల ఆవిర్భావోత్సవం 2004-2026



మంగళవారం 17-11-2026 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 201 రూ॥ 6.00

పేదలకు ఇళ్ల పట్టాల పునర్వావేసు!

7 లక్షల కుటుంబాలకు ఊరట



- 2014కు ముందు ఇళ్ల పథకం లబ్ధిదారులకు శుభవార్త
- పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వాలని కలెక్టర్లకు ఆదేశాలు
- దశాబ్దకాల నిరీక్షణకు తెర.. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నిర్ణయం

హైదరాబాద్, నేటిధాత్రి:

రాష్ట్రంలోని పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు, వారి ఇళ్లపై హక్కులను మరింత భద్రం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2014కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరమ్మతో పాటు వివిధ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు గతంలో తనఖాలో ఉంచిన ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను తిరిగి అందించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలగనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో గృహ నిర్మాణ పథకాల కింద ప్రభుత్వం అందించిన సబ్సిడీతో పాటు లబ్ధిదారుల వాటా, బ్యాంకు రుణాల ద్వారా ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించేవారు. రుణాలకు హామీగా లబ్ధిదారుల ఇంటి పట్టాలను తనఖా పెట్టుకునేవారు. రుణ వాయిదాలు పూర్తిగా చెల్లించిన అనంతరం పట్టాలను తిరిగి ఇవ్వాల్సి ఉండేది. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఇందిరమ్మ పథకం నిలిచిపోవడంతో వివిధ కారణాల వల్ల వేలాది మంది లబ్ధిదారులకు పట్టాలు తిరిగి అందలేదు. దీంతో ఇళ్లపై పూర్తి హక్కులు ఉన్నప్పటికీ పత్రాలు చేతికి రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ సమస్యపై ముఖ్యమంత్రి, తనకు లబ్ధిదారుల నుంచి అనేక విజ్ఞాపనలు అందాయని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల 22-ఏ జాబితాపై నిర్వహించిన సమీక్షల సందర్భంగా తహసీల్దార్ కార్యాలయాల్లో పెద్ద సంఖ్యలో ఇళ్ల పట్టాలు ఉన్నట్లు సీఎం దృష్టికి వచ్చిందన్నారు. దీంతో వాటిని వెంటనే లబ్ధిదారులకు తిరిగి అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు వాపస్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పొంగులేటి వెల్లడించారు. దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఈ నిర్ణయం ఊరటనివ్వనుంది.



సిద్దిపేటపై రేవంత్‌ది కక్షసాధింపు!

- రుణమాఫీ, రైతుభరోసా హామీలు ఏమయ్యాయి?
- రూ. 1,070 కోట్ల అభివృద్ధి పనులు ఎందుకు నిలిపివేశారు?
- సిద్దిపేట ప్రజల ఆత్మగౌరవంతో చెలగాటమాడొద్దు
- సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ సవాల్



రెండుసార్లు వచ్చి.. రెండుసార్లు మోసం చేశారు!

సిద్దిపేట, నేటిధాత్రి:

సిద్దిపేట జిల్లా అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండుసార్లు సిద్దిపేటకు వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా మోసం చేశారని ఆరోపించారు. ఈ నెల 19న సీఎం మరోసారి సిద్దిపేటకు వస్తున్న నేపథ్యంలో ప్రజల పక్షాన బహిరంగ లేఖ విడుదల చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా నిధుల విడుదల, నిలిచిపోయిన అభివృద్ధి పనుల పునఃప్రారంభంపై ముఖ్యమంత్రి స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించారని, ఔటర్ రింగ్‌రోడ్డు, బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల, శిల్పారామం, క్రీడా మైదానం, ఆడిటోరియం తదితర రూ. 1,070 కోట్ల విలువైన పనులను నిలిపివేశారని విమర్శించారు. 87 నియోజకవర్గాలకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు మంజూరు చేసి సిద్దిపేటకు ఇవ్వకపోవడం వివక్ష కాదా? అని ప్రశ్నించారు.

సీఎం మొదటిసారి 2024 మే 2న సిద్దిపేటకు వచ్చినప్పుడు కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ఆగస్టు 15లోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారని, ఇప్పటికీ వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 20,514 మందికి మాత్రమే రుణమాఫీ కాగా, 22,819 మందికి కాలేదని వెల్లడించారు. రెండోసారి 2026 మార్చి 22న వచ్చి 45 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రైతుభరోసా నిధులు విడుదల చేస్తామని చెప్పి 230 రోజులు గడిచినా అమలు చేయలేదని మండిపడ్డారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు పరిహారం, నిలిచిపోయిన కాలువల నిర్మాణం, ఇర్రోడ్ లిఫ్ట్, గౌరవెల్లి, తపాస్‌పల్లి, కొండపోచమ్మ ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల వినియోగంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే అవకాశం ఉండేదన్నారు. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును కమీషన్ల కోసం మార్చారన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన హరీశ్‌రావు.. నీళ్లు లేని చోట కాకుండా నీళ్లున్న చోట ప్రాజెక్టు నిర్మించాలన్న ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఆధారాలతో సమాధానం ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై బురదజల్లడం మానుకోవాలని హితవు పలికారు. "రేవంత్‌రెడ్డీ.. నాపై కోపం ఉంటే నాపై చూపించు.. సిద్దిపేట ప్రజలపై కాదు. నా పొడవు, కేటీఆర్ గడ్డం గురించి మాట్లాడటం మానేసి ముఖ్యమంత్రి హోదాలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి. రైతులందరికీ రుణమాఫీ చేసి, రైతుభరోసా నిధులు విడుదల చేసి సిద్దిపేటకు రా.. నేనే బొకే ఇచ్చి స్వాగతం పలుకుతా. సిద్దిపేట అభివృద్ధికి అడ్డుపడొద్దు. ప్రజల ఆత్మగౌరవంతో చెలగాటమాడొద్దు" అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

ఆన్‌లైన్ మెడికల్ షాపులపై కొరడా!

- 23 షాపుల లైసెన్సులు సస్పెండ్
- ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు
- టాటా 1ఎంజీ, నెట్‌మెడ్స్, జెప్టో, అపోలో సంస్థల అనుబంధ షాపుల్లో తనిఖీలు
- మరో 9 షాపులకు హెచ్చరికలు జారీ చేసిన టీజీ సేఫ్

హైదరాబాద్, నేటిధాత్రి:

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు, ఫార్మాసిస్టుల పర్యవేక్షణ లోపాలు, విక్రయాల రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై తెలంగాణ ప్రభుత్వం చర్యలకు దిగింది. ఆన్‌లైన్ ద్వారా మందులు విక్రయించే సంస్థలకు అనుబంధంగా ఉన్న మెడికల్ షాపులపై టీజీ సేఫ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. నిబంధనలను ఉల్లంఘించిన 23 మెడికల్ షాపుల లైసెన్సులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టాటా 1ఎంజీ, నెట్‌మెడ్స్, జెప్టో, అపోలో 24/7, మెడ్‌ప్లస్ తదితర సంస్థలకు అనుబంధంగా ఉన్న మెడికల్ షాపుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసుల సహకారంతో ఈ తనిఖీలు చేపట్టారు. మందుల విక్రయాలకు సంబంధించి నిబంధనలు పాటిస్తున్నారా? వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్నారా? ఫార్మాసిస్టుల పర్యవేక్షణ ఉందా? విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా? అనే



అంశాలను అధికారులు పరిశీలించారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన 23 షాపులపై చర్యలు తీసుకున్నారు. వీటిలో 15 షాపుల లైసెన్సులను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెండ్ చేయగా, మరో 8 షాపుల లైసెన్సులను నిర్ణీత కాలానికి నిలిపివేశారు. అదనంగా మరో 9 మెడికల్ షాపులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆన్‌లైన్ మందుల విక్రయాల్లో నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించబోమని ఈ చర్యల ద్వారా టీజీ సేఫ్ స్పష్టం చేసింది.

ఈ-సిగరెట్ల అక్రమ దందా గుట్టురట్టు!

హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు నిషేధిత సరఫరా



- కోల్‌కతా నుంచి కొరియర్ ద్వారా దిగుమతి
- మిర్‌చౌక్‌లో ఒకరి అరెస్ట్.. 19 ఈ-సిగరెట్లు స్వాధీనం
- 20 సార్లకు పైగా అక్రమంగా పంపిణీ చేసినట్లు గుర్తింపు

ఫుట్‌పాత్‌పై బట్టల వ్యాపారం చేసే రాహిల్ ఖాన్‌కు కోల్‌కతాలో దుస్తుల కొనుగోలు సమయంలో ఈ-సిగరెట్ల ముఠాతో పరిచయం ఏర్పడినట్లు గుర్తించారు. కోల్‌కతాలోని ఆదిల్ ఎంటర్‌ప్రైజెస్ నుంచి కొరియర్ ద్వారా ఈ-సిగరెట్లు తెప్పిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు 20 సార్లకు పైగా ఈ-సిగరెట్లను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. వేర్వేరు పేర్లు, మొబైల్ నంబర్లు ఉపయోగిస్తూ గూగుల్ పే ద్వారా అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు తేల్చారు. ఈ అక్రమ సరఫరా వెనుక ఉన్న ఇతర నిందితుల కోసం ఈగల్ ఫోర్స్ అధికారులు గాలిస్తున్నారు

హైదరాబాద్, నేటిధాత్రి:

నిషేధిత ఈ-సిగరెట్ల అక్రమ సరఫరా నెట్‌వర్క్‌ను ఈగల్ ఫోర్స్ అధికారులు ఛేదించారు. హైదరాబాద్ కేంద్రంగా కరీంనగర్‌కు ఈ-సిగరెట్లు సరఫరా చేస్తున్న ముఠా వ్యవహారాన్ని గుట్టురట్టు చేశారు. కరీంనగర్‌లో ఓ మైనర్‌కు ఈ-సిగరెట్లు విక్రయిస్తున్న క్రమంలో వెలుగుచూసిన ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన అధికారులు హైదరాబాద్‌లోని మిర్‌చౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాహిల్ ఖాన్ అలియాస్ ఒమర్‌ను అరెస్ట్ చేశారు. అతడి నుంచి 19 ఈ-సిగరెట్లు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

కరీంనగర్‌కు చెందిన నిందితుడు మహ్మద్ ఆసిఫ్ ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్‌లో దర్యాప్తు చేపట్టిన ఈగల్ ఫోర్స్ అధికారులు కీలక వివరాలు సేకరించారు. చార్మినార్‌లోని మక్కా మసీదు ఎదురుగా



కోదాడ పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో కబ్జాదారుల ఆగడాలకు చెక్

- అధికారుల నోటీసులను బేఖాతారు చేయడంతో జెసిబీలతో కూల్చివేత
- ఆర్డీఓ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో భారీ ఆపరేషన్


అనంతగిరి, నేటిధాత్రి:

చెరువు శిఖం భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అధికారులు మరోసారి నిరూపించారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ పరిధిలోని కోదాడ పెద్ద చెరువు (ఎఫ్ టి ఎల్) పరిధిలో నిర్మించిన అక్రమ ప్రహరీ గోడను సోమవారం అధికారులు జెసిబిలతో పూర్తిగా నేలమట్టం చేశారు. అసలేం జరిగిందంటే...

కోదాడ పెద్ద చెరువు (ఎఫ్ టి ఎల్) పరిధిలో కొందరు వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపట్టారు. దీనిపై స్థానికులు ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ అభివృద్ధి శాఖ అధికారులు స్పందించి గతంలోనే నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు. అక్రమంగా నిర్మించిన గోడను స్వచ్ఛందంగా తొలగించి చెరువు స్థలాన్ని యధాతథ స్థితికి తీసుకురావాలని ఆదేశించారు.

'నేటిధాత్రి'వరుస కథనాలతో కదలిక: అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ అక్రమార్కులు ఏమాత్రం లెక్కచేయకుండా పనులను కొనసాగించారు. దీనిపై'నేటి ధాత్రి'దిన పత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. చెరువు అక్రమణలపై పత్రిక వెలువరించిన కథనాలకు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించారు.

జెసిబీలతో రంగంలోకి దిగిన అధికారులు: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఆర్డిఓ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు ఖానాపురం చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్టిఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ గోడను జెసిబీల సాయంతో పూర్తిగా కూల్చివేశారు. చెరువు భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఇరిగేషన్ శాఖ డిఈ. పంతుల్య, ఎమ్మార్వో కమల్ దేవ్, ఆర్ ఐ. నగేష్ మరియు అధికారులు పాల్గొన్నారు.




తిరుపతిలో వెలమ సంక్షేమ భవన్‌కు శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తిరుపతి, నేటిధాత్రి:

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కోటగిరి సీతాదేవి బుచ్చినాయన వెలమ సంక్షేమ భవన్ నిర్మాణానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, వెలమ సంఘం నాయకులు హాజరయ్యారు. ఏఐవీఏ అధ్యక్షుడు పాపారావు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, మాజీ రాజ్యసభ సభ్యుడు



కేవీపీ, మాజీ ఏఐవీఏ అధ్యక్షుడు సుధాకర్‌రావు, భానుప్రసాద్, తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగరావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా డీజేల మోత

▸▸చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు..!

▸▸ఫిర్యాదులు వస్తేనే పట్టింపులు అన్నట్లుగా అధికారుల తీరుపై ప్రజల అసహనం...

▸▸నిబంధనలు అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు...



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామడుగు, చొప్పదండి, గంగాధర మండలాలలో అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు నియంత్రించడం లేదనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అధిక శబ్దాలతో నిర్వహిస్తున్న డీజే కార్యక్రమాల వల్ల ప్రజల ప్రశాంత వాతావరణానికి భంగం కలగడంతో పాటు వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు–2000 ప్రకారం ముందస్తు అనుమతులు లేకుండా లౌడ్‌స్పీకర్లు, డిజేలు వినియోగించడం నిబంధనలకు విరుద్ధం. రాత్రి 10 గంటల తర్వాత ఉదయం 6 గంటల వరకు బహిరంగ ప్రదేశాల్లో లౌడ్‌స్పీకర్ల వినియోగంపై నిషేధం ఉంది. ప్రజలకు ఇబ్బందులు కలిగించే శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు Noise Pollution Rules 2000లోని Rule 5, 7, 8 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అదేవిధంగా Environment Protection Act 1986లోని Section 15, అవసరమైన సందర్భాల్లో భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్‌)లోని సెక్షన్‌ 270, 292 నిబంధనలు కూడా పరిస్థితులను బట్టి వర్తించే అవకాశం ఉన్నాయని చట్టాలు చెబుతున్నాయి. అయితే చట్టాలు, నిబంధనలు పకడ్బందీగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలులో అలసత్వం జరుగుతోందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డీజేల వినియోగంపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే పోలీసులు స్పందిస్తూ తూతూమంత్రంగా చర్యలు తీసుకుని వదిలేస్తున్నారనే విమర్శలు ప్రజలు నుంచి వస్తున్నాయి. ఇదిలాఉంటే పోలీసు అధికారులు గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో డిజే సిస్టంల వినియోగం జరుగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని, ప్రజల ప్రశాంతతకు భంగం కలుగుతున్నా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల ప్రశాంతతను కాపాడాల్సిన బాధ్యత పోలీసు శాఖపై లేదా? నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిని నియంత్రించడంలో అధికారులు ఇప్పటికైనా స్పందిచరా? ప్రజల ఆరోగ్యం, ప్రశాంతత కంటే వేడుకల పేరుతో సాగుతున్న అధిక శబ్దాలకే ప్రాధాన్యతనిస్తారా? అనే ప్రశ్నలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్న సందర్భంలో పైస్థాయి అధికారులు ఏమేరకు స్పందిస్తారో వేచి చూడాలి.

అనుమతి లేకుండా నగరంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీల ఏర్పాటు చేస్తున్న పట్టించుకొని మున్సిపల్ అధికారులు.

▸▸లక్షల రూపాయలు మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.

▸▸సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు



కరీంనగర్, నేటిధాత్రి: కరీంనగర్ నగరంలో ప్రధాన కూడళ్ళు, ప్రధానరోడ్డు, మధ్యలో ఉన్న పోల్స్ వెంట ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడం సిగ్గుచేటైన చర్యని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో మున్సిపల్ అధికారులను విమర్శించారు. గత కొద్ది కాలంగా కరీంనగర్ నగరంలో మున్సిపల్ అధికారుల నుండీ ఎలాంటిఅనుమతి లేకుండా రాజకీయ నాయకులు, వ్యాపారవేతలు, వాణిజ్య సంస్థలు, పాల డైరీలు, విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ ప్రధాన కూడల్లు, జాతీయ నేతల విగ్రహాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ సైతం కనిపించకుండా కమ్మి వేస్తూ కరీంనగర్ అందాన్ని నగరానికి వచ్చేప్రజలకు కనిపించకుండా కమ్మివేస్తున్నారని, ఫ్లెక్సీలు రోడ్లపై కట్టడంతో పాదాచారులు, వాహనదారులు వెళుతున్నప్పుడు, గాలి, వర్షం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు, యాక్సిడెంట్లు అవుతూ గాయాల పాలవుతున్నారని ఒక్కోసారి రోడ్డు కూడా కనిపించడం లేదని అనుమతి లేని వారిపై, రోడ్లపై, జాతీయ నేతల విగ్రహాల వద్ద, మధ్యల ఉన్న పోల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కట్టే వారిపై వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పైడిపల్లి రాజుడిమాండ్ చేశారు. అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు కట్టడం వల్ల మున్సిపల్ కి లక్షల రూపాయలు గండి పడుతున్నాయని దీనిపై మున్సిపల్ కమిషనర్ వెంటనే ఉన్నత స్థాయి సమీక్ష ఏర్పాటు చేసి అక్రమంగా, అనుమతి లేకుండా కట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో చేపడతామని మున్సిపల్ అధికారులు పైడిపల్లి రాజు హెచ్చరించారు.

సిరిసిల్ల మార్కెట్ కమిటీ కొత్తపాలకవర్గం నియామకం.



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన సత్తు శ్రీనివాస్ రెడ్డిని సిరిసిల్ల మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల కొత్త మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గాన్ని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్గా బస్వాపూర్ గ్రామానికి చెందిన సత్తు శ్రీనివాస్ రెడ్డిని. వైస్ చైర్మన్ గా. గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్ ను. డైరెక్టర్లులగా. దాకూరి మాధవరెడ్డి. ధర్మ రెడ్డి హారిక. కొత్త రవీందర్ గౌడ్. స్వర్గం రాజు. షేక్ ఇక్బాల్. ఆకుల తిరుపతి. మొగిలి తిరుపతి. శ్రీ కుమార్ రెడ్డి. పయ్యావుల శ్రీకాంత్. బండిల శ్రీశైలం. చేపూరి శ్రీకాంత్. నూతన కార్యవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించింది అలాగే. నేరెళ్ళ ఫ్యాక్స్ చైర్మన్. జిల్లా మార్కెటింగ్ అధికారి. జిల్లా వ్యవసాయ సంచాలకులు. సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్. కమిటీలలో స్థానం కల్పించారు. నూతన పాలకవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని సంవత్సరాలు పార్టీ పట్ల విధేయతుడుగా ఉండి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటుల ఉండి నాపై నమ్మకం ఉంచి ప్రభుత్వ పెద్దలు నాయకులు నాకు ఈ బాధ్యత అప్పగించడం పట్ల చాలా సంతోషంగా ఉందని. నూతన పాలకవర్గ నియామకంతో మరింతగా మాపై బాధ్యత పెరిగిందని మాకు సహకరించిన. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. పెద్దలకుమంత్రులు పొన్నం ప్రభాకర్ కి. ప్రభుత్వ విఫ్ ఆదిశ్రీనివాస్ కి. సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి జిల్లా అధ్యక్షుల సంగీతం శ్రీనివాస్ కి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వ విప్ ములువాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసును కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కొత్తగా నియామకమైన సత్తు శ్రీనివాస్ రెడ్డిని పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు ఇట్టి పాలకవర్గం నియామకం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

కొప్పుల గ్రామానికి జాతీ య స్థాయిలో అరుదైన గౌరవం

▸▸కొండేటి సురేందర్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక విద్యారత్న జాతీయ అవార్డు




శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త వరంగ ల్ డిఫెన్స్ అకాడమీ అధినే త కొండేటి సురేందర్ రెడ్డికి ప్రతిష్ఠాత్మకమైన విద్యా రత్న జాతీయఅవార్డు లభించింది. విద్యా రంగంతో పాటు సామాజిక సేవలో ఆయన చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా బహుజన సాహిత్య అకాడమీ నేషన ల్ కమిటీ ఆఫ్ ఇండియా ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. 15నవంబర్ 2026 న్యూ ఢిల్లీలోని కరోల్ బాగ్‌లో నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభలో అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా కొండేటి సురేందర్ రెడ్డి మెమెంటోతో ఘనంగా సత్కారం అందుకున్నారు.

▸▸నిరుపేద విద్యార్థుల విద్యా భివృద్ధికి విశేష కృషి...విద్యార్థుల భవిష్యత్తు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందనే బలమైన నమ్మకంతో కొండేటి సురేందర్ రెడ్డి నిరంతరం విద్యా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న నిరుపేద కుటుంబాల పిల్లలకు అండగా నిలుస్తున్నారు. ఫీజుల రాయితీలు కల్పించడం, పుస్తకాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాల ద్వారా పేద విద్యార్థులకు విద్యావ కాశాలను చేరువ చేస్తు న్నారు.ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదనే లక్ష్యంతో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి చదువుకు తన వంతు సహకారం అందిస్తున్నారు. మృదుస్వభావం, సేవా దృక్పథం, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఆయనకు ప్రజల్లో మంచి గుర్తింపును తీసుకొచ్చాయి.

▸▸విద్యా సేవతో పాటు సామాజిక బాధ్యతకు పెద్దపీట...ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలుస్తూ, విద్యా రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తిస్తూనే సామాజిక బాధ్యతకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారు.విద్య ప్రతి ఒక్కరికీ అందాల్సిన హక్కు అనే ఆశయంతో ఆయన చేస్తున్న సేవలు, విద్యా రంగంలో చూపుతున్న నిబద్ధత, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి జాతీయ స్థాయి పురస్కా రానికి ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

▸▸కొప్పుల కీర్తిని జాతీయ స్థాయికి చేర్చిన ఘనత....శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన కొండేటి సురేందర్ రెడ్డి జాతీ య స్థాయిలో 'విద్యారత్న అవార్డు అందుకోవడం మండల ప్రజలతో పాటు హనుమకొండ, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి వేదికపై గుర్తింపు పొందడం పట్ల గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, విద్యావే త్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా శాయంపేట మండల, కొప్పుల గ్రామ ప్రజాప్రతిని ధులు, పెద్దలు, మిత్రులు, తెలంగాణ రాష్ట్ర అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు బొమ్మకంటి రాజేందర్, వివిధ విద్యాసంస్థల అధినేతలు కొండేటి సురేం దర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

కార్తీక మాసం ఎందుకంత పవిత్రం?



మంచిర్యాల, నేటిధాత్రి:హిందూ సంప్రదాయంలో కార్తీక మాసానికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది.పరమ పవిత్రమైన మాసంగా భావించే కార్తీక మాసం భక్తి,ఆధ్యాత్మికత, నియమ నిష్ఠలు,దానధర్మాలకు ప్రతీకగా నిలుస్తుంది.ఈ మాసంలో శివకేశవుల ఆరాధనకు విశేష ప్రాధాన్యత ఉండటంతో దేశవ్యాప్తంగా భక్తులు ప్రత్యేక పూజలు, వ్రతాలు,దీక్షలు నిర్వహిస్తారు.తెల్లవారుజామున పవిత్ర స్నానాలు ఆచరించడం నుంచి సాయంత్రం వేళ దీపారాధన చేయడం వరకు ప్రతి ఆచారానికి ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక నేపథ్యం ఉంది.కార్తీక మాసం కేవలం పూజలు,వ్రతాలకే పరిమితం కాకుండా మనిషిలో భక్తిభావం, క్రమశిక్షణ,సేవాగుణం,ప్రకృతి పట్ల గౌరవాన్ని పెంపొందించే పవిత్ర కాలంగా భావిస్తారు.

▸▸దీపారాధన అజ్ఞానాంధకారాన్ని తొలగించే సంకేతం

కార్తీక మాసంలో దీపారాధనకు అత్యంత ప్రాధాన్యత ఉంది.ప్రతిరోజూ సాయంత్రం ఇంటి ముందు,తులసి కోట వద్ద, దేవాలయాల్లో నూనె లేదా నెయ్యితో దీపాలు వెలిగించడం సంప్రదాయం.దీపం వెలుగు జ్ఞానానికి,పవిత్రతకు,శుభానికి ప్రతీకగా భావిస్తారు.కార్తీక దీపాలు వెలిగించడం ద్వారా జీవితంలోని అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ఆహ్వానించాలని ఆధ్యాత్మిక సందేశం అందుతుంది.ఆలయాల్లో దీపాలు వెలిగించడం,దీపదానం చేయడం ఈ మాసంలో భక్తులు విశేషంగా ఆచరించే కార్యక్రమాలు.

▸▸కార్తీక స్నానాలు.. నియమ నిష్ఠలకు ప్రతీక...కార్తీక మాసంలో తెల్లవారుజామునే నిద్రలేచి స్నానమాచరించడం ఎంతో పవిత్రమైన ఆచారంగా భావిస్తారు.నదులు,చెరువులు, పవిత్ర జలాశయాల్లో స్నానాలు ఆచరించి అనంతరం దేవతలకు పూజలు నిర్వహిస్తారు.ఈ సంప్రదాయం ద్వారా శారీరక శుభ్రతతో పాటు మానసిక ప్రశాంతత,క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం అలవడతాయని పెద్దలు చెబుతారు.భక్తులు తమ శక్తి,సౌకర్యాలకు అనుగుణంగా నియమాలు పాటిస్తూ ఆధ్యాత్మిక జీవితానికి ప్రాధాన్యతనిస్తారు.

▸▸కార్తీక సోమవారాలు.. శివనామస్మరణతో ప్రత్యేక పూజలు...కార్తీక మాసంలో వచ్చే సోమవారాలకు విశేష ప్రాధాన్యత ఉంది.పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన రోజుగా సోమవారాన్ని భావించడంతో భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి శివాలయాలను సందర్శిస్తారు.శివలింగానికి అభిషేకాలు,బిల్వదళాల సమర్పణ,రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఓం నమఃశివాయ అనే పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు.కార్తీక పౌర్ణమి రోజున కూడా ప్రత్యేక పూజలు,దీపోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ.

▸▸తులసి పూజ.. వనభోజనాలు.. ప్రకృతితో మమేకం....కార్తీక మాసంలో తులసి పూజకు ప్రత్యేక స్థానం ఉంది.ప్రతిరోజూ తులసి కోట వద్ద దీపం వెలిగించి పూజలు నిర్వహిస్తారు.ఉసిరి చెట్టును పవిత్రంగా భావించి పూజించడం,ఉసిరి చెట్టు నీడలో వనభోజనాలు నిర్వహించడం ఈ మాసంలోని ప్రత్యేక సంప్రదాయాలు.కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, గ్రామస్తులు కలిసి ప్రకృతి ఒడిలో సామూహికంగా భోజనాలు చేయడం ద్వారా పరస్పర ఆప్యాయతలు,ఐకమత్యం పెంపొందుతాయి.ప్రకృతిని గౌరవించడం,చెట్లను సంరక్షించడం వంటి మంచి సందేశాలను ఈ సంప్రదాయాలు అందిస్తాయి.

▸▸దానధర్మాలు.. సేవాగుణానికి ప్రాధాన్యత....కార్తీక మాసంలో భక్తి కార్యక్రమాలతో పాటు దానధర్మాలకు కూడా విశేష ప్రాధాన్యత ఉంది.అన్నదానం, వస్త్రదానం,పేదలకు సహాయం చేయడం,అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలను భక్తులు నిర్వహిస్తారు.దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు.భక్తి అంటే కేవలం పూజలు చేయడమే కాకుండా తోటి మనుషులకు సహాయం చేయడం,మానవత్వాన్ని చాటుకోవడం కూడా అనే గొప్ప సందేశాన్ని ఈ మాసం అందిస్తుంది.

▸▸నేటి తరానికి సంప్రదాయాల సందేశం....మారుతున్న కాలంతో పాటు జీవన విధానాలు మారుతున్నప్పటికీ భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.కార్తీక మాసం ఆచారాలు భక్తితో పాటు క్రమశిక్షణ,కుటుంబ ఐక్యత, ప్రకృతి పరిరక్షణ,పరోపకారం వంటి విలువలను నేర్పుతాయి.తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ సంప్రదాయాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సామాజిక సందేశాలను తెలియజేయాలి.కేవలం ఆచారాలను పాటించడమే కాకుండా వాటి అంతరార్థాన్ని అర్థం చేసుకుని ఆచరణలో పెట్టినప్పుడే సంప్రదాయాలకు నిజమైన గౌరవం లభిస్తుంది.కార్తీక మాసం భక్తి,విశ్వాసం, ఆధ్యాత్మిక చింతనతో పాటు మానవీయ విలువలను పెంపొందించే పవిత్ర సమయం.దీపారాధనతో వెలుగులు నింపుతూ, దానధర్మాలతో సేవాగుణాన్ని చాటుతూ,ప్రకృతి ఆరాధనతో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ మాసాన్ని సార్థకం చేసుకోవాలి.మన సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు మానవత్వం,ఐకమత్యం, సద్భావనలను పెంపొందించడమే కార్తీక మాసం అందించే అసలైన సందేశం.

పేదలను పట్టించుకోకుండా కాలయాపన చేసిన గత ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమే

▸▸మొగుళ్లపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యాత రాజు రమేష్



మొగుళ్లపల్లి, నేటిధాత్రి: దేశంలో పేదలకు పింఛన్లు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మొగుళ్లపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యాత రాజు రమేష్ తేల్చి చెప్పారు.
సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనపై నిప్పులు చెరిగారు.

▸▸10 ఏళ్ల పేదలను మోసం చేశారు:

గత 10 ఏళ్ల దీ=నా ప్రభుత్వ హయాంలో పేదలను పూర్తిగా విస్మరించారని ఆయన మండిపడ్డారు. ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు, ఒక్క కొత్త పింఛను కూడా మంజూరు చేయలేదని, కేవలం కాలయాపన చేస్తూ పేదలను మోసం చేశారని విమర్శించారు. పేదవాడికి కావాల్సిన కనీస అవసరాలను కూడా తీర్చలేని ప్రభుత్వం గత ప్రభుత్వమని అన్నారు.

▸▸కాంగ్రెస్ వస్తేనే పేదలకు భరోసా...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే పరిస్థితి మారిందన్నారు. నిరుపేదల కష్టాలు తెలుసుకుని వేలాది మందికి కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు మంజూరు చేసి పేదల ఇంట్లో వెలుగులు నింపిందని తెలిపారు. ఆకలితో అలమటించే పేదవాడికి రేషన్ కార్డు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పింఛను ఇచ్చి అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిరుపేదల పక్షానే ఉంటుందని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొచ్చి మొగుళ్లపల్లి మండలంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని క్యాత రాజు రమేష్ అన్నారు.

36 మందికి పైగా భక్తులు ఉంటే ఇంటి వద్దకే బస్సు సౌకర్యం

▸▸కార్తీక మాసం సందర్భంగా పంచారామ క్షేత్రాలు, అరుణాచలం యాత్రలకు ప్రత్యేక బస్సులు

▸▸భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ



భూపాలపల్లి, నేటిధాత్రి: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుంచి పంచారామ క్షేత్రాలు, అరుణాచలం యాత్రలతో పాటు అయ్యప్ప మాలధారణ చేసిన భక్తుల కోసం ప్రత్యేక బస్సులను నడిపించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.పంచారామ క్షేత్రాలు, అరుణాచలం యాత్రలకు వెళ్లే భక్తులు 36 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది బృందంగా ఉంటే, వారి ఇంటి వద్దకే ప్రత్యేక బస్సును పంపించే సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు కోరుకున్న యాత్రా మార్గం, ప్రయాణ ప్రణాళికకు అనుగుణంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.భక్తుల ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా, సంతోషంగా సాగేందుకు అనుభవజ్ఞులైన డ్రైవర్లతో బస్సులను ప్రత్యేక అద్దె ప్రాతిపదికన నడిపించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని భూపాలపల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు, బస్సుల బుకింగ్ కోసం

▸▸డిపో మేనేజర్ 9959226707 ▸▸సీఐ, భూపాలపల్లి: 9866373825

▸▸భూపాలపల్లి బస్టాండ్: 7382854256

నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సి ఐ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.



చిట్యాల, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. సతీష్ కు పుట్టినరోజు సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూట్ల తిరుపతిలి ఆధ్వర్యంలో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య , సర్పంచ్ బండి భగవాన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి లు గడ్డం కొమురయ్య , రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడుక కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, నంద రాజు,సిరిపురం కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బొమ్మ కిరణ్ గౌడ్, జిల్లా నాయకులు అందుగుల రాజు, సర్వ శరత్, గుర్రపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపద సమయంలో వైద్యం చేయించుకోలేని వారికిప్రజల కు.అత్యవసర సమయంలో కార్పొరేట్ తరహాలలో వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ప్రజలకు. ఆపదలలో ఎంతో సహాయంగాఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరంగా ఉపయోగపడుతుందని. తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగల రాజు. సర్ నియోజకవర్గ ఇన్చార్జి జా లగం ప్రవీణ్. ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్. లింగాల భూపతి. సుద్దాల కర్ణాకర్. పెద్దూరి తిరుపతి. రెడ్డి పరుశరాములు. పయ్యావుల శ్రీకాంత్. బండి యోగి. రా పెళ్లి ఆనందం. మల్లన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు.. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి!



▸▸మామిళ్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మోతే, నేటిధాత్రి: సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మోతే మండలం మామిళ్ళ గూడెం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మోతే ఎస్సై బి. లచ్చిరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం తమ ఆటల పాటల ద్వారా విద్యార్థులను ఆకట్టుకుంటూ పలు సామాజిక అంశాలపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. గంజాయి మద్యం వంటి మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోతే పోలీస్ సిబ్బంది కళాబృందం సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పిల్లల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించి జిల్లా కలెక్టర్



▸▸ప్రజావాణిలో పిల్లల నుండి వినతులు స్వీకరించారు.

భూపాలపల్లి, నేటిధాత్రి: పిల్లల హక్కులను పరిరక్షించడం, వారి జీవన విధానానికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.పిల్లల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి కార్యా

అంబేద్కర్ విగ్రహానికి ఫ్లెక్సీలు కట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఫ్లెక్సీలు కట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా వాణిలో పిర్యాదు.

అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య



భూపాలపల్లి, నేటిధాత్రి: టేకమాట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కన్వీనర్ మారపెల్లి కొంరయ్య అధ్యక్షతన భారత రత్న రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఫ్లెక్సీలు కట్టీ అంబేద్కర్ ను అవమాన పర్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ ఈదేశానికి ప్రజలకు రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధవి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారని ఆ మహానీయుని విగ్రహం చుట్టూ పలు రకాల ఫ్లెక్సీలు శుభకార్యాలు పెండ్లీలవి వివిధ రాజాకీయ పార్టీల నాయకులు మరణించిన వారు ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించినవి పుట్టిన రోజు ఫ్లెక్షీలు ఇలా వివిధ రకాల ఫ్లెక్సీలు అంబేద్కర్ విగ్రహం చుట్టూ కట్టి అంబేద్కర్ ని అవమాన పరిస్తున్న వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫ్లెక్సీలు కట్టకుండా చూడాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల ద్వారా గెలిచిన సర్పంచులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధించిన అధికారులు ప్రజా ప్రతినిధులు ఫ్లెక్సీలు కట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అంబేద్కర్ యువజన సంఘం భూపాలపల్లి నియోజక వర్గ కన్వీనర్ ఆరకొండ రాజయ్య మండల నాయకుడు ఆరకొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల భద్రతపై అవగాహన.. ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలి

"సంఘమిత్ర" పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం



వరంగల్, నేటిధాత్రి: బాలికల భద్రత, ఆరోగ్యం, సాధికారతే లక్ష్యంగా పోలీసు శాఖ సహకారంతో వరంగల్ దేశాయిపేట రోడ్డులో ఉన్న సంఘమిత్ర పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ సువర్ణ, ఎస్సై రామారావు, భరోసా బృందం సభ్యులు, సామాజిక కార్యకర్త పి. సురేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, భరోసా బృందం సభ్యులు విద్యార్థినులకు వ్యక్తిగత భద్రత, స్వీయ రక్షణపై పలు సూచనలు చేశారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాలను వివరించారు. అసురక్షిత పరిస్థితులను గుర్తించడం, వేధింపులు, దోపిడీ వంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతర్జాల వినియోగం, సామాజిక మాధ్యమాల ద్వారా ఎదురయ్యే ముప్పులు, అంతర్జాల నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా, అసౌకర్యంగా అనిపించే పరిస్థితులు ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైనప్పుడు ఎక్కడ, ఎలా ఫిర్యాదు చేయాలో వివరించారు. ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా సమస్యలను ఎదుర్కొనేలా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

పిల్లల భద్రతలో తల్లిదండ్రులదీ కీలక పాత్ర.... పిల్లల భద్రతలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి సమస్యలను ఓపికగా వినాలని, వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను చెప్పుకునే వాతావరణాన్ని ఇంట్లో కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులకు విలువైన సూచనలు చేసిన పోలీసు అధికారులు, భరోసా బృందం సభ్యులు, సామాజిక కార్యకర్త పి. సురేందర్‌కు సంఘమిత్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. విద్య అంటే కేవలం చదువులో ప్రతిభ సాధించడమే కాకుండా, సామాజిక బాధ్యత, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర స్కూల్ కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ మహేందర్, టీచర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు



భావి భారత పౌరులకు క్రీడాకానుక... విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన సర్పంచ్

బడి పిల్లల ఆత్మగౌరవానికి 'సర్పంచ్' అండ.. ఊరి బాగుకోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఆదర్శ దంపతులు!



కేసముద్రం, నేటిధాత్రి: అధికారం అంటే పెత్తనం కాదు.. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే బాధ్యత అని నిరూపిస్తున్నారు అర్పణపల్లి గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ – వీరస్వామి దంపతులు. ఊరిలో ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించడమే కాకుండా, రేపటి పౌరులైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. తాజాగా పాఠశాల క్రీడాకారుల పట్ల వారు చూపిన ఆదరణ ప్రతి ఒక్కరి హృదయాన్ని హత్తుకుంటోంది. ఇటీవల జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల్లో అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పోటీపడి ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు పతకాలను కైవసం చేసుకున్నారు. అయితే, బహుమతుల ప్రదానోత్సవ సమయంలో ఒక చిన్న వెలితి కనిపించింది. ఇతర పాఠశాలల విద్యార్థులందరూ ప్రత్యేక క్రీడా దుస్తుల్లో (యూనిఫాం) మెరిసిపోతుంటే, మన గ్రామ విద్యార్థులు మాత్రం సాధారణ దుస్తుల్లోనే (సివిల్ డ్రెస్) వేదికపైకి వెళ్లి పతకాలు అందుకోవాల్సి వచ్చింది.

చలించిపోయిన సర్పంచ్ దంపతులు..! ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ చీర వెంకటమ్మ–వీరస్వామి దంపతులు చలించిపోయారు. ప్రతిభ ఉన్న మన పిల్లలు ఎవరికీ తక్కువ కాకూడదు. క్రీడా మైదానంలో అడుగుపెడితే అది అర్పణపల్లి పాఠశాల జట్టు అని గర్వంగా తెలిసేలా ఉండాలి అని భావించారు. ఆలోచన వచ్చిన వెంటనే ఆచరణలో పెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి సమక్షంలో విద్యార్థులందరికీ ఆకర్షణీయమైన నూతన స్పోర్ట్స్ టీ–షర్టులను అందజేశారు. కొత్త దుస్తులు ధరించిన విద్యార్థుల కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మవిశ్వాసం చూసి సర్పంచ్ దంపతులు మురిసిపోయారు. సర్పంచ్ దంపతులకు ప్రభుత్వ పాఠశాల అంటే ఎంతో ప్రేమ. బడిలో పిల్లలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. కేవలం పాఠశాలకే పరిమితం కాకుండా, గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్ల వంటి మౌలిక వసతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అర్పణపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారు. పదవిని సేవా మార్గంగా మలచుకుని, పిల్లల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సర్పంచ్ చీర వెంకటమ్మ–వీరస్వామి దంపతులపై గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అభినందనల వర్షం కురిపిస్తున్నారు. ప్రజాప్రతినిధులందరూ వీరిని ఆదర్శంగా తీసుకుంటే గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యక్షురాలు రమ, ఉపాధ్యాయులు నరసింహరాజు, శ్రీను, నరసింహ స్వామి, యాదగిరి, ప్రణయ్, రమేష్, బిజాయ్, సురేష్, ప్రవళిక, అనిత, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు గుర్తింపుగా ఏడవ డివిజన్ కార్పొరేటర్ ఢిల్లీలో అవార్డు



శ్రీరాంపూర్, నేటిధాత్రి: మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో ఏడవ డివిజన్ కార్పొరేటర్ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, డివిజన్ అభివృద్ధికి మరియు ప్రజా నమన్యల వరిష్కారానికి కృషి చేస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఢిల్లీ వేదికగా అవార్డును అందుకోవడం పట్ల కార్పొరేటర్ అనుచరులు, అభిమానులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అలాగే కార్పొరేటర్ రవీందర్ మాట్లాడుతూ ఏదైతే అవార్డు నాకు ప్రకటించారు అవార్డు ఎమ్మెల్యే ప్రేమ సార్ రావు మేయర్ సహకారంతో రూపొందిందని తెలిపారు ఏడవ డివిజన్ ప్రజలు ఎంతో నాకు సహకారం అందించడం నాపై నమ్మకం నుంచి అధిక మెజార్టీతో పెంచిన నా వార్డు ప్రజలకు నేనేంటో కృషి చేస్తానని తెలిపారు.


చిట్యాల సీఐ సతీష్ కు జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ

భూపాలపల్లి, నేటిధాత్రి: చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. సతీష్ 46వ జన్మదిన వేడుకలు టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ సీఐ వై. సతీష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి 46వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీసు అధికారిగా సీఐ వై. సతీష్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాజుల బిక్షపతి మాదిగ, రాం రాంచందర్ మాదిగ, రేణికుంట్ల సంపత్ డోర్నలా రాజేందర్ మాదిగ, రేణికుంట్ల శంకర్ ఇల్లందుల శంకర్ అక్కల భద్రయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

ఆరుతడి పంటలే మేలు



పంటలకు ఎల్ ఏనో గండం

కరోనా జయించాం.. ప్రత్యామ్నాయ పంటలే రైతుకు మేలు

మండల వ్యవసాధికారి మార్క ప్రియదర్శిని



శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలంలో వర్షాభావ పరిస్థితి నేపథ్యం లో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే దిశగా అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు రైతులకు నష్టం వాటిల్లకుండా తక్కువ నీటి లభ్యతతో సాగు చేసే ఆరుతడి పంటలపై దృష్టి సాధించాలని ఈ మేరకు వ్యవసాయశాఖ అధికారులు పంటలు సాగు చేయా లని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు

ఎల్ నినో ప్రభావం... పసిఫిక్ మహాసముద్రంలో మధ్యతూర్పు భాగంలో సముద్ర ఉపరితలం నీటి ఉష్ణోగ్రతలు సాధారణ కన్నా ఎక్కువ పెరుగుతాయని నిపుణులు అన్నారు దీనితో పసిఫిక్ మహాసము ద్రంలో నీరు సాధారణంగా వేడెక్కుతుంది ఈ వేడి గాలులు భారతదేశ వైపు వీస్తున్నాయి దీంతో నైరుతి పవనాలు బలహీనపడి వర్షాకాలం వర్షపాతం తక్కువగా నమోదు పంటలు సరిగా రాకపోవ దంతో రైతులు ఆందోళన పడుతున్నారు రైతులకు దీనివల్ల అనర్థాలను సందేహాలను ప్రత్యేక కార్యక్రమాల ద్వారా వ్యవసాయ శాఖ సలహాలు ఇస్తున్నారు రానున్న ఖరీఫ్ సీజన్లో ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ సూచనలు చేస్తుంది

తక్కువ నీటితో సాగు చేస్తే రైతుకు మేలు.... వ్యవసాయశాఖ అధికా రులు రూపొందిస్తున్న ప్రణాళికను అమలు చేసేందుకు మండల రైతు వేదికల్లో గ్రామ పంచాయతీ వారీగా సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించడమే అధికారుల ముందున్న లక్ష్యం, ఇప్పుడు అధికారు లు రాష్ట్ర ప్రభుత్వం చెబు తున్న సమాచారాన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు కాబట్టి తక్కువ నీటితో సాగు చేస్తే రైతుకు మేలు జరుగుతుంది మనుషులకు వచ్చిన కరోనా జయించాం... ఇప్పు,డు రానున్న ప్రభా వాన్ని రైతులు ముకుమ్మ డిగాఎదుర్కొని రైతులు ఆరుతడి పంటలు వేసి వ్యవసాయ శాఖకు సహకరించాలని కోరడ మైనది

ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లలో అవకతవకలు



చిట్యాల, టేకుమట్ల మండలాలలో 100 ల సంఖ్యలో అనర్హులకు సర్టిఫికెట్లు జారీ.

పేద విద్యార్థుల పొట్ట కొట్టి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ధనవంతుల బిడ్డలు

సర్టిఫికెట్లు పొందిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకొని, ఉద్యోగాలు తొలగించాలని డిమాండ్

బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం బిక్షపతి గౌడ్

భూపాలపల్లి, నేటిధాత్రి: ధనవంతులైన అగ్రవర్ణాల పిల్లలకు ఈడబ్ల్యూఎస్ కోటాలో ఇస్టారీతిన అధికారులు సర్టిఫికెట్లు జారీ చేయడం వల్ల నిరుపేద అగ్రవర్ణాల పిల్లలు విద్య ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని అక్రమ సర్టిఫికెట్లు పొందిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం బిక్షపతి గౌడ్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల.టేకుమట్ల మండల లోని పలు గ్రామాల్లో పదులు, వందల ఎకరాలలో భూములు ఉన్న పిల్లలకు పేద ఓసీల కింద అధికారులు ఈడబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు మంజూరు చేశారని, దీనివల్ల అర్హులైన అగ్రవర్ణ నిరుపేదల పిల్లలతో పాటు, బీసీ కోటకు గండిపడి , చదువుకుందామంటే సీట్లు రాక, చదువుకున్న వారికి ఉద్యోగాలు రాక పేద అగ్రవర్ణాల, బీసీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల ఎకరాల భూములు ఉండి భారీగా ఇళ్ల స్థలాలు కలిగి ఉన్న కోటీశ్వరులకు ఈడబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు మంజూరు చేయడం వలన.అసలైన పేద విద్యార్థులకు నష్టం జరిగి.ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు.పై చదువులకు అవకాశాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాధికారులను తప్పుతోవ పట్టించి. ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు పొంది ఈరోజు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిపై జిల్లా అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి,విచారణ చేపట్టి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారినీ ఉద్యోగాల నుంచి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.

శ్రీభవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెండింగ్ క్లెయిమ్‌లు వెంటనే మంజూరు చేయాలి

50 ఏళ్లు నిండిన కార్మికులకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి

ఏఐటీయూసీ టీఎస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జగిత్యాలసమితి డిమాండ్



మెట్‌పల్లి, నేటిధాత్రి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ టీఎస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో కార్మికులు భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (ఏసీఎల్) సురేందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రామిల్ల రాంబాబు, కార్యదర్శి ఏశమేని గణేష్ మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి, అర్హులైన కార్మికులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి నెలకు రూ.5,000 పెన్షన్ అందించాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని కోరారు.ఏఎల్ఓ కార్యాలయాల వద్ద కొనసాగుతున్న దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, కార్మికులకు క్యాష్‌లెస్ హాస్పిటలైజేషన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎస్ఆర్ హెల్త్ సెంటర్ల ద్వారా నిర్వహిస్తున్న హెల్త్ చెకప్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మిక సంక్షేమ బోర్డు నిధులు వృథా కాకుండా కాపాడాలని పేర్కొన్నారు.కార్మిక శాఖ పరిధిలోని సంక్షేమ బోర్డులలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించిన అగ్రిమెంట్లను రద్దు చేసి, బోర్డు ఆధ్వర్యంలోనే కార్మికులకు క్లెయిమ్‌లను నేరుగా అందజేయాలని కోరారు. ఆధార్, గ్యాప్, ఇతర సర్టిఫికెట్ల పరిశీలన బాధ్యతలను ఏఎల్ఓల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు రావాల్సిన సంక్షేమ ఫలాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని రామిల్ల రాంబాబు, ఏశమేని గణేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో. టీ పి ఇ టి ఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఖాదర్ మొహియుద్దీన్, ఏఐటియూసీ గౌరవ అధ్యక్షుడు సుతారి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెన్న మహేష్, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం,ఉపాధ్యక్షుడు ఖాతా వినయ్, మామిడి రాజన్న,ఎండి ఉస్మాన్, కోశాధికారి మాడిశెట్టి కిరణ్ కుమార్,అందే వంశీ,ఎండి సమీర్, బిజనపెల్లి మనోహర్,గాజులవర్తి రమేష్, మరంపల్లి రాజశేఖర్, గని,ఖాతా యాది,దేవేందర్, మజీద్ తదితరులు పాల్గొన్నారు

8వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

అఖిల భారత గ్రామీణవ్యవసాయ కార్మిక సంఘం

రాష్ట్ర కన్వీనర్ మారపల్లి మల్లేష్.



భూపాలపల్లి, నేటిధాత్రి: అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఎనిమిదవ జాతీయ మహానభలను విజయవంతం చేయాలని అయర్ల రాష్ట్ర కన్వీనర్ మారపల్లి మల్లేష్ పిలుపునిచ్చారు. సోమవారం టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామంలో ఈనెల 20 21 22 తేదీలలో జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడి లో జరిగే అఖిలభారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న చర్యలను నిరసిస్తూ గ్రామీణ వ్యవసాయ కార్మికుల జీవన స్థితిగతులను చర్చించి భవిష్యత్తులో గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకునే మహాసభలు ఐదేళ్లకోసారి జరగనున్న సభలను దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులు వారి హక్కులు పనిగంటలు పని భద్రత సామాజిక అంశాలను చర్చించే మహాసభలను విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి అంబాలఅశ్వద్ధామ అఖిలభారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మారపల్లి కొమురయ్య జీడి మహేందర్ మారపల్లి జంపయ్య చిరు పెళ్లి అజయ్ జీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సూర్య ది గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవం



శేరిలింగంపల్లి, నేటిధాత్రి: సూర్య ది గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను 'ఏకత్వం' థీమ్తో మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో ఘనంగా నిర్వహించారు. వార్షిక వేడుకలకు విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎస్ నర్సింగ్ రావు, ఎంజీ గోపాల్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 2026-27 విద్యా సంవత్సరంలో కళలు, క్రీడలు, సాహిత్య రంగాల్లో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా నత్కరించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల కృషి చేస్తోందని యాజమాన్యం పేర్కొంది. అనంతరం వేడుకల్లో భాగంగా విద్యార్థులు సంగీతం, నృత్యం, నాటక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు బీ దామోదర్రావు, వ్యవస్థాపక ట్రస్టీ బీ నర్సింగ్రావు, చైర్మెన్ బీఏ లక్ష్మీ ధరిత్రి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..



విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేసిన మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి



కేసముద్రం, నేటిధాత్రి: కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి స్నాక్స్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కష్టపడి, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, మన కల్వల పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.గతంలో మాదిరిగానే ఈసారి కూడా ఎస్ ఎస్ సి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి, త్రిబుల్ ఐటీ బాసరలో మన కల్వల విద్యార్థులు అత్యధిక సీట్లు సాధించి గ్రామ కీర్తిని మరోసారి చాటాలని విద్యార్థులను ఆశీర్వదించారు.విద్యార్థుల భవిష్యత్తు పట్ల శ్రద్ధ చూపుతూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు స్నాక్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, ఉపసర్పంచ్ పెదగాని రవి, గండి శ్రీనివాస్, గంట బాలకృష్ణ రెడ్డి, గంట రాంమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం... కేసు నమోదు

శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన కోగిల సదానందం కుమార్తె కోగిల సంధ్య, వయస్సు 25 సంవత్సరాలు, గత రెండు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్నదని, ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం సుమారు 3:30 గంటల సమయంలో తన కుమార్తె ఇంటి వద్ద కనిపించకుండా పోయినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల ప్రాంతాలలో మరియు బంధువుల వద్ద విచారించి నప్పటికీ ఆచూకీ లభించ లేదు. దీంతో బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శాయంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. అదృశ్యమైన యువతి ఆచూకీ కోసం పోలీసులు విచారణ చేపట్టి గాలింపు చర్యలు కొనసాగి స్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలి...

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..



మంచిర్యాల, నేటిధాత్రి: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి,సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,(రెవెన్యూ) వి.రాములు,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాంతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీకి చెందిన మాదరబోయిన కోమలత తన నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.దండేపల్లి మండలానికి చెందిన చేనేత కార్మికులు వొడ్నాల శంకర్,కడారి బుచ్చయ్య తమకు పింఛన్లు మంజూరు చేయాలని వేర్వేరుగా దరఖాస్తులు సమర్పించారు.బీఎస్పీ జిల్లా ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ భూమిని చట్టపరంగా స్వాధీనం చేసుకుని ప్రజా



అవసరాలకు వినియోగించాలని కోరారు.కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన దాసరపు సత్తయ్య తాను రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూమిని ఇతరుల పేరిట పట్టా చేశారని,దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఏఐఎస్‌బీ జిల్లా ప్రతినిధి కనుకుంట్ల సన్నీ గౌడ్ బెల్లంపల్లి పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల ఎనిమిదో తరగతి వరకు మాత్రమే అనుమతి కలిగి ఉండి,పదో తరగతి వరకు తరగతులు నిర్వహిస్తోందని,దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.మంచిర్యాల పట్టణానికి చెందిన తోట కళావతి ప్రజాపాలన పథకం ద్వారా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన కుశన శంకరయ్య తన తల్లికి వారసత్వంగా వచ్చిన భూమిని తాము సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని,తమకు తెలియకుండా ఇతరులు అక్రమంగా పట్టా పొందారని ఆరోపిస్తూ,విచారణ జరిపి ఆ పట్టాను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు.భీమారం మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన నక్క సత్యం తాను కొనుగోలు చేసిన భూమిలో నిర్మించుకున్న ఇంటికి ఇంటి పన్ను విధించాలని విజ్ఞప్తి చేశారు.మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చెగ్యాం బొందయ్య గ్రామ శివారులోని తన భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించడంతో పాటు ఆక్రమణలను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 58 దరఖాస్తులు అందాయని తెలిపారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున జిల్లా న్యాయస్థానం నుంచి ఒక న్యాయవాది ప్రజావాణి కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని తెలిపారు.నిరుపేదలు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు న్యాయపరమైన సహాయం,సలహాలు,సూచనలు అవసరమైనప్పుడు ఆయనను సంప్రదించవచ్చని సూచించారు.న్యాయస్థానాల్లో కేసుల దాఖలు,న్యాయ సలహాలు,కోర్టు వ్యవహారాల్లో అవసరమైన సహకారం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో గుత్తికోయ బాధితుల ఫిర్యాదు



గుత్తికోయలపై అధికారులదౌర్జన్యంఅమానుషం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

వరి కుప్పలను దగ్ధం చేయడం దుర్మార్గం సంతోష్

బాధ్యులైన ఫారెస్ట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గుత్తికోయ గిరిజనులు తమ గోడును వెళ్లగక్కారు. అడవి బిడ్డలైన గుత్తికోయలపై కొందరు ఫారెస్ట్ అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత అమానుషమని, దుర్మార్గమని బాధితులతో కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సంతోష్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.కష్టపడి సాగు చేసుకుని చేతికి వచ్చిన నోటికాడి వరి పంటను కుప్పలుగా నూర్చుకుంటే, వాటికి ఫారెస్ట్ అధికారులు నిప్పు పెట్టి బూడిద చేయడం అత్యంత దారుణమని సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద గిరిజనుల పొట్ట కొట్టేలా వ్యవహరించి, వారి కష్టాన్ని బూడిద చేసిన బాధ్యులైన అధికారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సర్వం కోల్పోయి రోడ్డున పడిన గుత్తికోయ కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో పంట నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని సంతోష్ నాయిక్ కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగని పక్షంలో ఈ విషయాన్ని నేషనల్ ఎస్‌టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై చర్యలు తీసుకునేలా పోరాడతానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బాధిత గుత్తికోయ కుటుంబాలు తదితరులు పాల్గొని, తమ పంట నష్టంపై అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

నెక్కొండలో 806 మందికి కొత్త పెన్షన్లు.. నర్సంపేటలో 4,900 మందికి మంజూరు

పెన్షన్ ధ్రువీకరణ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





నెక్కొండ, నేటిధాత్రి: ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేసింది. నెక్కొండ మండలంలో ఏకంగా 806 మందికి చేయూత పింఛన్లు మంజూరు కావడంతో మహేశ్వర గార్డెన్‌లో సంక్షేమ సంబరం నెలకొంది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు దశాబ్దాల క్రితమే రూ.60తో పెన్షన్ పథకాన్ని ప్రారంభించిందని, ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో కొత్త పెన్షన్లు మంజూరు చేయడం విశేషమన్నారు. నర్సంపేట నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,900 పెన్షన్లు మంజూరయ్యాయని, మరో 400 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ తాసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో లావణ్య ,నెక్కొండ సొసైటీ చైర్మన్ చల్ల శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల్ చౌహన్ , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నూరిపల్లి ప్రాథమిక సొసైటీ చైర్మన్ శ్రీనివాస్, నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, బండి శివకుమార్, నెక్కొండ ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో వైభవంగా మొదలైన మండల పూజలు

మొదటి రోజు వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదానం...

డిసెంబర్ 27 వరకు నిత్యం అన్నప్రసాద వితరణ...





నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో 26వ షష్ఠ్యంశతి మండల పూజ మహోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల మొదటి రోజును పురస్కరించుకుని వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు.ఉదయం భద్రకాళి దేవాలయ అర్చకులు వజ్రాల రామకృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో ఓంకార ధ్వజారోహణ, మహా సుదర్శన హోమం తదితర ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోనెల రవీందర్, కార్యదర్శి బూరెల సత్యనారాయణ, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, నర్సంపేట డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, కొరంగల్ల రవి ప్రతినిధులు దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ స్వామివారికి నూతన వస్త్రాలు సమర్పించి, ప్రసాదాన్ని శిరస్సుపై ధరించి ఆలయ ప్రదక్షిణ చేశారు. పంచలోహ విగ్రహం ఎదుట టెంకాయలు, పూలు, నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ.. 16 నుండి డిసెంబర్ 27వ తేదీ వరకు ఆలయంలో నిత్యం మహా అన్నప్రసాద వితరణ కొనసాగుతుందని తెలిపారు. మాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని, ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోనెల రవీందర్, కార్యదర్శి బూరెల సత్యనారాయణ, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, నర్సంపేట డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్, కొరంగల్ల రవితో పాటు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, సభ్యులు శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, దుబ్బ రమేష్, పబ్బ రమేష్, చెకిలం కృష్ణమూర్తి, బండారుపల్లి చెంచారావు, ఆకుల శ్రీనివాస్, ఇరుకుల్ల మాధవ శంకర్, తక్కలపల్లి యుగంధర్, అనంతల రాంనారాయణ, బాలల సర్వేశం, మాదారపు రవీందర్, మల్యాల రాజు, కోమండ్ల భూపాల్ రావు, మదనపల్లి సత్యనారాయణ, ప్రతాపని శ్రీకాంత్, దొడ్డ వేణు, సింగిరికొండ రవీందర్, గండు రవి, ఇరుకుల శ్రీనివాస్, మల్లెల ప్రవీణ్ కుమార్, శ్రీరామ్ కిరణ్, సైఫా రవి, గండు నవీన్ కుమార్, శ్రీరాముల కార్తీక్, మనోహర్, ఆలయ మేనేజర్ రాము, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా సదానందం గౌడ్



నర్సంపేట, నేటిధాత్రి:

తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా టియుడబ్ల్యూజే హెచ్ 143 ఎలక్ట్రానిక్ మీడియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు, నర్సంపేట డివిజన్ టీ న్యూస్ రిపోర్టర్ గోడిశాల సదానందం గౌడ్ ఎన్నికయ్యారు. ఆయన నియామకాన్ని రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ విడుదల చేశారు. ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ ఏర్పాట నుండి జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక విధాలుగా పాటుపడ్డాను అన్నారు. యూనియన్ అభివృద్ధిలో భాగంగా డివిజన్ స్థాయి నుంచి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా వరంగల్ జిల్లా అధ్యక్షులుగా సేవలందించానని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మారుతీ సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆర్ లెనిన్, జిల్లా అధ్యక్షులు నవనీత్ గౌడ్ జిల్లా నాయకులు నరేందర్ గౌడ్ సహకారంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎంపిక చేస్తారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక మరింత బాధ్యతగా పూజ చేస్తానని సదానందం గౌడ్ హామీ ఇచ్చారు.



సదానందం గౌడ్ కు ప్రశంసల వెల్లువ.. తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నర్సంపేట డివిజన్ టీ న్యూస్ రిపోర్టర్ గోడిశాల సదానందం గౌడ్‌ఎన్నిక కావడంతో ప్రశంసలు వెల్లి వస్తాయి. పలువురు జర్నలిస్టులు అధికారులు వ్యాపారవేత్తలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

జర్నలిస్ట్ సదానందంకు శాలువాతో ఘన స్వాగతం

టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నర్సంపేట డివిజన్ టీ న్యూస్ రిపోర్టర్ గోడిశాల సదానందం గౌడ్ ఎన్నిక కావడంతో నర్సిపేట పట్టణానికి చెందిన వ్యాపారులు కావేరి ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ యజమాని గంగుల తిరుపతి రెడ్డి, భార్గవి టెక్స్ టైల్స్ యజమాని దాసరి సుధాకర్,జర్నలిస్టు జెట్టబోయిన సాంబమూర్తి,ఆకారపు మోహన్ శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్ట్‌లు,రాజు,స్వామి, కిరణ్, సుమన్, దయాకర్, జట్టబోయిన వర్షిత్, వివేకానంద,రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడిగా మేరుగు ప్రసన్న



ప్రధాన కార్యదర్శిగా బొచ్చు భిక్షపతి ఎన్నిక

పరకాల, నేటిధాత్రి: హనుమకొండ జిల్లా పరకాల మండల టీఎస్‌యూటీఎఫ్ నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు టీఎన్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు చంద్రయ్య,ఎన్నికల అధికారి గిరిధరాచార్యులు,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు నూతన కార్యవర్గాన్ని ప్రకటించి,ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన మండల అధ్యక్షుడిగా మేరుగు ప్రసన్న,ప్రధాన కార్యదర్శిగా బొచ్చు భిక్షపతి, ఉపాధ్యక్షురాలిగా రజియా సుల్తానా, ఉపాధ్యక్షుడిగా ఎం.డి.ఖయాజ్, మండలకార్యదర్శులుగా రజిత, బాబు, కోశాధికారిగా హనుమాన్ ప్రసాద్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

కార్తీక పౌర్ణమికి విద్యుద్దీపాలంకరణ చేయాలి




మున్సిపల్ కమిషనర్‌కు బయ్య స్వామి వినతి

వరంగల్, నేటిధాత్రి: కాశీబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం నగరపాలక సంస్థలో నిర్వహించిన ప్రజావాణిలో కమిషనర్ టి. వెంకన్నకు వినతిపత్రం అందజేశారు.శ్రీ కాశీవిశ్వేశ్వర రంగనాథ ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి కమిటీ తరఫున వినతిపత్రం సమర్పించారు. ఏటా కార్తీక పౌర్ణమి సందర్భంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో హలోజన్ దీపాలు, సీరియల్ బల్బులు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా మున్సిపల్ నిధులతో విద్యుద్దీపాలు ఏర్పాటు చేసి ఆలయాన్ని వెలుగులతో అలంకరించాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు కమిటీ వర్గాలు తెలిపాయి.

దాతృత్వాన్ని చాటుకున్న సత్యమేవ జయతే సేవాసమితి

యాచకులకు దుప్పటి, మంకీ క్యాప్, బుట్ట భోజనం పంపిణీ అభినందనీయం

సీనియర్ వైద్యులు డాక్టర్ సుబ్బారావు



కోదాడ, నేటిధాత్రి: సత్యమేవ జయతే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాదెళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కోదాడ పట్టణంలో దేవాలయాల వద్ద, వివిధ కూడలి వద్ద బస్టాండ్ లో ఉంటున్న యాచకులకు దుప్పటి,మంకీ క్యాప్, బుట్ట, భోజనం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, సత్యాన్వేషణ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్రబాబు లు పాల్గొని యాచకులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... నాదెళ్ల బాలకృష్ణ సత్యమేవ జయతే సేవా సమితిని స్థాపించి ఆ సేవా సమితి ద్వారా కోదాడ పరిసర ప్రాంతాల్లో ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చలికి యాచకులు ఇబ్బంది పడుతున్నారని గమనించి వారికి దుప్పటి మంకీ క్యాప్ ఒకరోజు భోజనం ఏర్పాటు చేయడం దానికి మేము రావడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజులలో కోదాడ పరిసర ప్రాంతాలలో సత్యమేవ జయతే సేవాసమితి ద్వారా ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబాక భాస్కర్ నాదెళ్ల, సత్య అనంతలక్ష్మి ఆర్ నాగేశ్వరరావు పుష్యమి రహీం తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్ప 26వ మండల పూజలు

డిసెంబరు 27 వరకు వైభవంగా ఉత్సవాలు.. కరపత్రాలు ఆవిష్కరణ

41 రోజుల పాటు 1.30 లక్షల మందికి అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు.

రూ.3 కోట్లతో ఆలయ అభివృద్ధి:ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా



నర్సంపేట, నేటిధాత్రి:

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో 26వ (షడ్వింశతి) మండల పూజా మహోత్సవాలకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆదివారం ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాధవ శంకర్ గుప్తా మాట్లాడుతూ, సోమవారం నవంబర్ 16 నుంచి డిసెంబరు 27 వరకు మండల పూజా మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక అభిషేకాలు, మహా పడిపూజలతో పాటు అయ్యప్పస్వామి ఉత్తర నక్షత్ర పడిపూజలు, సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి, వినాయక సంకష్టహర చతుర్థి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబరు 8న పల్లివేట, 9న పంబా ఆరట్టు మహోత్సవాలు కన్నులపండువగా జరగనున్నాయన్నారు. అలాగే 41 రోజుల పాటు సుమారు 1.30 లక్షల మంది భక్తులకు నిత్య మహా అన్నప్రసాద వితరణ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు.రూ.3 కోట్ల నిధులతో అయ్యప్పస్వామి దేవాలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని చైర్మన్ పేర్కొన్నారు. ఈ ఆలయాన్ని పర్యాటక (టూరిస్ట్) ప్రాంతంగా ప్రకటించాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, రాష్ట్ర మంత్రులను కోరినట్లు తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు, అయ్యప్ప మాలాధారులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి అనంతుల రామనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీరాముల శంకరయ్య, సంయుక్త కార్యదర్శులు బొద్దుల దివాకర్, తక్కల్లపల్లి యుగంధర్, స్థల దాతలు శ్రీరామ్ ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖర్, మల్యాల రాజు ప్రవీణ్, హుండీ నిర్వాహకులు ఆకుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తా.

ఘనంగా కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



కోదాడ, నేటిధాత్రి:

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు తెలిపారు. సోమవారం కోదాడ పట్టణంలోని కోదండ రామాలయంలో జిల్లా ఆర్యవైశ్య మహానభ అధ్యక్షులు వెంవటి వెంకటేశ్వరరావు నూతన కార్యవర్గ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి వెంపాటి వెంకటేశ్వరరావు, కోశాధికారి గాదంశెట్టి శ్రీనివాసరావు తో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ.. పేద ఆర్యవైశ్యులకు సహాయ, సహకారాలు అందిస్తూ అందరిని ఐక్యంగా కలుపుకొని పోయి ఆర్యవైశ్య సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ మా శెట్టి అనంతరాములు, పైడిమర్రి సత్తిబాబు, నీలా సత్యనారాయణ, ఓరుగంటి బ్రహ్మం, ఇమ్మడి రమేష్, పైడిమర్రి వెంకటనారాయణ, చారుగొండ్ల రాజశేఖర్, యాద రమేష్, మేళ్లచెరువు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరులో 280 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు



తొర్రూరు, నేటిధాత్రి: నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ సోమవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని దుబ్బతండలో నిర్మాణం పూర్తిచేసుకున్న 280 రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో కేటాయించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించారు.ఈ సందర్భంగా రామచంద్రునాయక్ మాట్లాడుతూ.. ప్రతి నిరుపేద కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన జీవితం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా లాటరీ విధానాన్ని అనుసరించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, రైతుల సంక్షేమం, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, వడ్డీలేని రుణాలు,



ఆసరా, చేయూత పెన్షన్లతో పేదలకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో టీయూఎఫ్ఐడీసీ, అమృత్ పథకాల ద్వారా అంతర్గత రహదారులు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, మినీ ట్యాంక్‌బండ్, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. తొర్రూరులో ఇళ్లను పూర్తిగా అర్హులైన నిరుపేదలకే కేటాయించామని, కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు లబ్ధిదారులందరూ సహకరించాలని కోరారు. స్థలదాత భూక్య బాపు నాయక్‌ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ.. 2019-20లో సుమారు రూ. 15 కోట్ల వ్యయంతో ప్రారంభించిన 280 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా లాటరీ పద్ధతిలో ఇళ్ల కేటాయింపు చేపట్టినట్లు వివరించారు. లబ్ధిదారులు కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బ్లాకుల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా పురోగతిని సాధిస్తోందని, మొదటి విడతలో సుమారు 95 శాతం ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకుందని తెలిపారు.అనంతరం దంతాలపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.డబుల్ బెడ్‌రూం ఇళ్లను పొందిన లబ్ధిదారులు పత్రి భద్రమ్మ, రాజమ్మ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తూణం శ్రావణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ సోమ రజిని, కౌన్సిలర్లు బాబు రెడ్డి, ముద్దసాని సురేష్, హౌసింగ్ పీడీ పురుషోత్తం, ఆర్డీవో గణేష్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, ఎంపీడీవో, తహసీల్దార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన ఆయిల్ ఫామ్ ఐక్యవేదిక జిల్లా సభ్యులు



భూపాలపల్లి, నేటిధాత్రి:

ఆయిల్ ఫామ్ తోటలు వేసుకున్న రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించాలని ఆయిల్ ఫామ్ ఐక్యవేదిక అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు నల్ల నుదర్శన్ రెడ్డి కలెక్టర్ ను కోరారు..సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో నూతనంగా ఎన్నికైన ఆయిల్ ఫామ్ ఐక్యవేదిక అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలిశారు.. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.. అనంతరం వారు మాట్లాడారు..కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ముడి పామాయిల్ దిగుమతి సుంకాన్ని 45% పెంచి దేశ ఆయిల్ ఫాం రంగాన్ని కాపాడాలన్నారు..ఆయిల్ ఫాం తోటలకు సంబంధించిన వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, ట్రాలీలు, షడర్స్, స్లాచర్, స్టబుల్ మూవర్, బ్రష్ కట్టర్స్, మల్చర్స్, గెలలు కోసుకునే యంత్రాలను 80% సబ్సిడీతో ఇవ్వాలన్నారు.. విద్యుత్ అధికారుల తీరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయిల్ ఫామ్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ గ్రామంలో ఓ రైతుకు చెందిన పొలంలో ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా ఫామ్ ఆయిల్ చెట్లను తొలగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చెట్లను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఐక్యవేదిక అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పిన్ రెడ్డి రాజిరెడ్డి, సామల వెంకటేశ్వర్లు, చిలగాని గోవర్ధన్ , ఏడు నూతల విజయేందర్ రెడ్డి, ట్రెజరర్ కంకణాల జనార్ధన్, జాయింట్ సెక్రటరీ అడెల్లి శాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

12 గంటల్లోనే అదృశ్యమైన ఆరేళ్ల బాలుడి ఆచూకీ గుర్తింపు



మహబూబాబాద్, నేటిధాత్రి: మూడు ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాలుడిని గుర్తించిన కేసముద్రం పోలీసులు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక కుటుంబం ఉపాధి నిమిత్తం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ప్రాంతానికి వచ్చి స్థానికంగా ఒక పరిశ్రమలో పనిచేస్తూ నివాసం ఉంటోంది. ఈ క్రమంలో కుటుంబంలోని ఆరేళ్ల బాలుడు కదరి రాయ్‌సింగ్‌ను తండ్రి మందలించడంతో బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు.బాలుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తండ్రి కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కేసముద్రం పోలీసులు అప్రమత్తమై బాలుడి ఆచూకీ కోసం మూడు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.మూడు బృందాలు సమన్వయంతో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టి, అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషిస్తూ ముందుకు సాగాయి. పోలీసుల సమష్టి కృషి, చురుకైన చర్యల ఫలితంగా కేవలం 12 గంటల్లోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాలుడు కదరి రాయ్‌సింగ్ ఆచూకీని విజయవంతంగా గుర్తించారు.అనంతరం మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, ఎస్. ఐ క్రాంతి కిరణ్, పీసీ మోహన్, రాజు కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో బాలుడిని అతని తండ్రికి క్షేమంగా అప్పగించారు. తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తిరిగి తండ్రి చెంతకు చేరడంతో కుటుంబ సభ్యులు ఊరట చెందారు.అదృశ్యమైన బాలుడి ఆచూకీని కేవలం 12 గంటల్లోనే గుర్తించి, సురక్షితంగా తండ్రికి అప్పగించడంలో చురుకైన పాత్ర పోషించిన కేసముద్రం పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ అభినందించారు.బాలల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీ గుర్తించేందుకు పోలీస్ శాఖ తక్షణ స్పందనతో, సమన్వయంతో పనిచేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలి



మహబూబాబాద్, నేటిధాత్రి:

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జర్నలిస్టులు ఐక్యంగా ఉంటూ వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి, జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.వి. లక్ష్మి పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత, వృత్తిపరమైన గౌరవం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని ఆమె సూచించారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి దాదాపు 37 మంది విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులు హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.వి. లక్ష్మి సమక్షంలో జర్నలిస్టుల ఏకాభిప్రాయంతో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.వి. లక్ష్మి మాట్లాడుతూ జర్నలిజం అనేది కేవలం వార్తలు రాయడానికే పరిమితం కాకుండా సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యతాయుతమైన వృత్తి అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అవగాహన కల్పించడం, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యతలని అన్నారు. అలాంటి బాధ్యతలను నిర్వర్తించే విశ్వబ్రాహ్మణ జర్నలిస్టులు పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు.విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జర్నలిస్టు అసోసియేషన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు బాధ్యతగా పనిచేయాలని, సంఘం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంఘం వేదికగా కృషి చేయాలని, కొత్తగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు అందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కమిటీ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షునిగా రావూరి ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దూదికట్ల రవీంద్ర చారి, కోశాధికారిగా దేవరకొండ చంద్రబానును ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా దూదికట్ల రామాచారి, సిరికొండ విక్రమ్, సహాయ కార్యదర్శులుగా పోతుగంటి సతీష్, వెలగలేటి కిరణ్ కుమార్, మడుపు వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.గౌరవ అధ్యక్షులుగా గుండోజు శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా గుండోజు దేవేంద్ర చారి, వీరంటే ముఖేష్, ఎటురోజు రాజ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నికతో జిల్లా వ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల మధ్య సమన్వయం పెంపొందించి, సంఘం కార్యకలాపాలను విస్తృతం చేయాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.వి. లక్ష్మితో పాటు విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు పమ్మి సనాతన చారి, బండోజు ఉపేంద్ర చారి, మోత్కూరి వెంకటేశ్వర్లు, చిట్టిమల్ల రఘు తదితరులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి సమావేశం విజయవంతంగా ముగిసింది.

మూఢనమ్మకాల చీకటిని పారదోలేది విజ్ఞాన వెలుగే!



జైపూర్ ఎస్సై భూమేష్

జైపూర్, నేటిధాత్రి:

సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాలను తొలగించి, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా జైపూర్ పోలీస్ శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం,తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాసం, సైబర్ నేరాలు, మూఢనమ్మకాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న జైపూర్ ఎస్సై భూమేష్, సాంఘిక సమానత్వ సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ.. శాస్త్ర, సాంకేతిక రంగాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమాజంలో మూఢనమ్మకాలు కొనసాగడం విచారకరమన్నారు. మూఢనమ్మకాల పేరుతో జరుగుతున్న హత్యలు, అమానవీయ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కొందరు దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నారని, ఇలాంటి వాటిని నమ్మకుండా ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై భూమేష్ సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను తెరవకూడదని, వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఇతరులకు వెల్లడించవద్దని తెలిపారు. విద్యతోనే వ్యక్తిత్వ వికాసంతో పాటు దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అనంతరం ఉప్పులేటి నరేష్ నిర్వహించిన సైన్స్ మ్యాజిక్ ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇసుక నుంచి నాణేలు తీయడం, విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో మంటలు సృష్టించడం, నోటిలో మంటలు కనిపించేలా చేయడం, పచ్చివేపాకులపై నీటితో మంటలు వచ్చేలా ప్రదర్శించడం, ఇనుప చువ్వను నాలుకకు గుచ్చుకున్నట్లు చూపించడం వంటి వినూత్న ప్రదర్శనల ద్వారా మూఢనమ్మకాల వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలను వివరించారు. ఇటువంటి ప్రదర్శనలను చూసి అద్భుతాలుగా భావించకుండా వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను అర్థం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పనిబాల,పోలీస్ సిబ్బంది దేవేందర్,శ్రీలత, కిష్టయ్య,శివ,రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్షేత్రస్థాయి అధ్యయన నిర్వహణ.



చిట్యాల, నేటిధాత్రి: విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అనుభవం ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, చిట్యాల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షేత్రస్థాయి అధ్యయన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను స్థానిక రైస్ మిల్లుకు తీసుకెళ్లి వరి ధాన్యం బియ్యంగా మారే ప్రక్రియను, మిల్లులో ఉపయోగించే యంత్రాల పనితీరును వివరించారు. ఈ ప్రక్రియలో ఉపయోగించే భౌతిక శాస్త్ర సూత్రాలు, యాంత్రిక శక్తి, ఘర్షణ, చలన శక్తి తదితర అంశాలను ప్రత్యక్షంగా వివరించడం జరిగింది.అనంతరం వడ్ల గిడ్డంగిని సందర్శించి ధాన్యాన్ని నిల్వ చేసే పద్ధతులు, నిల్వ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధాన్యం నాణ్యతను కాపాడే విధానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే సమీపంలోని చెరువును సందర్శించి చెరువుల నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం, చెరువు కట్టల నిర్మాణం, నీటి సంరక్షణ ఆవశ్యకత గురించి ప్రత్యక్షంగా వివరించారు.తదుపరి గ్రామ పంచాయతీని సందర్శించి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులతో విద్యార్థులకు పరిచయం చేయించారు. గ్రామ పంచాయతీ పాలన, స్థానిక సంస్థల విధులు, బాధ్యతలు, గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు మరియు అధికారుల పాత్ర గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలను వాస్తవ జీవిత పరిస్థితులతో అనుసంధానం చేసుకునే అవకాశం లభించింది. శాస్త్రీయ దృక్పథం, పరిశీలనా నైపుణ్యం, సామాజిక అవగాహన మరియు ప్రాయోగిక జ్ఞానం పెంపొందించడమే ఈ క్షేత్రస్థాయి అధ్యయన ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీదేవి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. యుగంధర్, రమేష్, బాలకృష్ణ, రాజు, సురేష్ మరియు శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

పలు సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు శ్రీకారంచుట్టిన ఎమ్మెల్యే

- సుమారు రూ. 15 లక్షల అంచనావ్యయంతో నిర్మాణ పనులు
- ఆత్మీయ స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టిన గుండాల ప్రజానీకం



గుండాల, నేటిధాత్రి: మండల కేంద్రంలోని , సాయనపల్లి పంచాయతీ ఘనపురం, ఎలకలగడ్డ, కొమ్ముగూడెం గ్రామాలభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా గ్రామంలోని ప్రజల మెరుగైన రవాణా మరియు వారి సౌకర్యార్థమై సంబధిత మండల గౌరవ అధికారులు, స్థానిక సర్పంచ్'మరియు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఆయా గ్రామాల ప్రజల ఆత్మీయ స్వాగతాల నడుమ సుమారు రూ.15 లక్షల అంచనావ్యయంతో'కూడిన పలు సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు శ్రీకారంచుట్టిన పినపాక శాసనసభ్యులు తెలంగాణ అసెంబ్లీ, మండలి ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, సాయనపల్లి సర్పంచ్ కల్తి కృష్ణవేణి, రోళగడ్డ సర్పంచ్ భూక్య మంగమ్మ, పడుగొనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు, శెంబునిగూడెం సర్పంచ్ ఈసం సుమలత, శెట్టుపల్లి సర్పంచ్ ఢిల్లీ వసంతరావు, దామరతోగు సర్పంచ్ కల్తి కృష్ణారావు, ఉప సర్పంచ్ కొమరం రమేష్, మండల నాయకులు మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, వాంకుడోత్ బీకోజీ, వాంకుడోత్ రమేష్, బోడ వెంకట్రామ్, జోగ రమేష్, పాయం గణేష్, మోకాళ్ళ శంకర్, అబ్దుల్ నభి, కాసీం, వార్డ్ మెంబెర్స్ పూనెం లక్ష్మి, జాటోత్ వీరన్న, ఈసం చంద్రయ్య, ఎస్సి సెల్ ఉప అధ్యక్షులు కీసరి సాగర్, ఎస్సి సెల్ కార్యదర్శి జోసఫ్, యువజన నాయకులు వాజీద్ పాషా, ఇస్రార్, పల్లపు రాజేష్, బొంగు చంద్రశేఖర్, ఇస్లావత్ మోహన్, నూనావత్ రవి, బానోత్ నరేందర్, సోషల్ మీడియా నాయకులు కిరణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ హైవే భూనిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలి

- పరిహారం కోసం బాధిత రైతుల ధర్నా.. అధికారుల తీరుపై ఆగ్రహం



జైపూర్, నేటిధాత్రి: వరంగల్ హైవే నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం అందకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం జైపూర్ మండల పరిధిలో భూనిర్వాసిత రైతులు ధర్నా నిర్వహించారు.తమ భూములను సేకరించి హైవే నిర్మాణ పనులు చేపడుతున్నప్పటికీ,పరిహారం చెల్లింపులో జాప్యం చేయడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. హైవే నిర్మాణం కోసం తమ విలువైన వ్యవసాయ భూములను కోల్పోయినప్పటికీ,ఇప్పటివరకు నష్టపరిహారం అందకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా ఉన్న తమ కుటుంబాలు భూములు కోల్పోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.భూసేకరణ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉన్నప్పటికీ,జాప్యం చేయడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వాపోయారు.తమ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. హైవే నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు,సంబంధిత భూసేకరణ అధికారులు స్పందించి భూములు కోల్పోయిన ప్రతి రైతుకు అర్హత మేరకు న్యాయమైన పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని భూనిర్వాసిత రైతులు స్పష్టం చేశారు.

ప్రజావాణిలో ఐదు అర్జీలు స్వీకరణ



- అర్జీలను గడువులోగా పరిష్కరించాలి
- ఆర్డీవో డిఎస్ వెంకన్న

పరకాల, నేటిధాత్రి: పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన సోమవారం ప్రజావాణి,పిల్లల ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం ఐదు అర్జీలు స్వీకరించారు.వాటిని సంబంధిత శాఖల అధికారులకు వంపించి,నిర్ణీత గడువులోగా పరిశీలించి పరిష్కరించాలని ఆర్డీవో ఆదేశించారు.అనంతరం పరకాలలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమంలో ఆర్డీవో పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ సమీక్ష



- కేటీఆర్ సభకు జన సమీకరణపై అరూరి రమేష్ దిశానిర్దేశం

వర్ధన్నపేట, నేటిధాత్రి: వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ, రూరల్ మండల పరిధిలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను సమీక్షించారు.అలాగే ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటలకు కాకతీయ డిగ్రీ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న సభకు సంబంధించిన ఏర్పాట్లు, జన సమీకరణపై చర్చించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని నాయకులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ, రూరల్ మండల పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అరూరి రమేష్ పరామర్శ



- నల్లబెల్లిలో రెండు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఓదార్పు

వర్ధన్నపేట, నేటిధాత్రి: వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ నల్లబెల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన పొన్నం సాయిలు తల్లి మృతిచెందడంతో ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మల్యాల సాంబయ్య దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





కాంగ్రెస్‌పై విమర్శలు మానుకోండి!

- జాటోత్ హుస్సేన్ నాయక్‌కు రాయపురం సాంబయ్య హితవు

డెస్క్, నేటిధాత్రి:

లంబాడా బంజారా జాతిని 1976లో ఎస్టీ జాబితాలో చేర్చి, రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని రాయపురం సాంబయ్య అన్నారు. ఇందిరాగాంధీ చొరవతోనే నేడు లంబాడా జాతి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ద్వారా మహబూబాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన విషయాన్ని జాటోత్ హుస్సేన్ నాయక్ మరిచిపోయారా అని ప్రశ్నించారు.



నేడు బీజేపీలో ఉండి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

నిర్భయమైన వార్తల నిలయం
నేటిధాత్రి
22nd ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22nd ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

సంస్కరణల శిల్పి సీవీ ఆనంద్!



22 ఏళ్లకే తొలి ప్రయత్నంలో ఐపీఎస్ సాధించిన మేధావి

నక్సల్స్ కోటల్లో ఉక్కుపాదం.. పోలీసింగ్‌లో ఆధునిక సంస్కరణల శిల్పి



మొదటి పేజీ తరువాయి

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో...

నేడు ఆధునిక సాంకేతికతతో తెలంగాణ పోలీసు శాఖను ముందుకు నడిపిస్తున్న డీజీపీ సీ.వి. ఆనంద్, తన పోలీసు ప్రస్థానపు తొలి రోజుల్లో అడవుల్లో నక్సలైట్లతో ముఖాముఖి పోరాడిన ధీశాలి. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, తన సర్వీసులోని మొదటితొమ్మిదేళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసి, శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేశారు.శిక్షణ అనంతరం ఆనంద్ తన తొలి పోస్టింగ్‌ను వరంగల్ రూరల్ సబ్-డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా ప్రారంభించారు. 1990వ దశకంలో నక్సలిజం తీవ్రస్థాయిలో ఉన్న వరంగల్, బెల్లంపల్లి (ఆదిలాబాద్), నిజామాబాద్ వంటి అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ఆయన పనిచేశారు.కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి దట్టమైన అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్లలో స్వయంగా పాల్గనడం ఆయన ప్రత్యేకత. నిజామాబాద్ జిల్లా ఎస్పీగా పనిచేసిన కాలంలో నక్సల్స్ కదలికలను కట్టడి చేయడానికి పక్కా ప్రణాళికలతో అనేక పై-రిస్క్ ఆపరేషన్లకు నాయకత్వం వహించారు. అనేక ఎదురుకాల్పుల ఘటనల్లో ప్రాణాలకు తెగించి పోరాడి, నక్సల్స్ దళాల పట్టును సడలించడంలో కీలక పాత్ర పోషించారు. నక్సలిజాన్ని కేవలం తుపాకీతోనే కాకుండా, వ్యూహాత్మకం గా ఎదుర్కోవాలని ఆయన భావించారు.నక్సలైట్లకు ఆయుధాలు, పేలుడు పదార్థాలు అందే రహస్య సరఫరా గొలుసులను గుర్తించి, సమూలంగా ఛేదించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత అజ్ఞాతవాసం వైపు ఆకర్షితులు కాకుండా వారిని చైతన్యపరిచి, జనజీవన స్రవంతిలోకి తీసుకురావడంలో విశేష కృషి చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అత్యంత ప్ర మాదకరమైన ఆపరేషన్లలో చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు గుర్తింపుగా, భారత ప్రభుత్వం 2002లో ఆయనను అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'రాష్ట్రపతి శౌర్య పతకం'తో సత్కరించింది. పోలీసు శాఖలో అతికొద్ది మందికి మాత్రమే దక్కే ఈ పురస్కారం, ఆయనలోని పోరాట పటిమకు నిదర్శనంగా నిలిచింది.నాడు క్షేత్రస్థాయిలో ఒక యువ అధికారిగా నక్సలిజం అణచివేతకు పోరాడిన సీ.వి. ఆనంద్, నేడు రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ తెలంగాణను పూర్తిస్థాయి 'జీరో నక్సల్ స్టేట్'గా తీర్చిదిద్దడంతో పాటు, లంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి కృషి చే స్తుండటం విశేషం.

సంస్కరణల శిల్పి

నేర పరిశోధనలో శాస్త్రీయత, పరిపాలనలో పారదర్శకత, ప్రజలకు చేరువయ్యేలా సాంకేతికత.. ఈ మూడింటి కలయికే సీనియర్ ఐపీఎస్ అధికారి సీ.వి. ఆనంద్ పనితీరుకు నిదర్శనం. వివిధకీలక హోదాల్లో పనిచేసిన ఆయన, బాధ్యతలు చేపట్టిన ప్రతి విభాగంలోనూ తనదైన ముద్ర వేస్తూ 'సంస్కరణల శిల్పి'గా పేరుగాంచారు. ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో వినూత్న విధానాలు నేడుదేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.2010-2012 మధ్య హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ఆయన దేశంలోనే తొలిసారిగా ఆధునిక సాంకేతికతను ట్రాఫిక్ నియంత్రణకు అనుసంధానించారు.మానవ ప్రమేయం లేకుండా ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, జరిమానాలు విధించే 'ఈ-చలాన్' విధానాన్ని ప్రవేశపెట్టి పారదర్శకతకు బాటలు వేశారు.హుస్సేన్‌సాగర్ వద్ద ఆత్మహత్యలను నివారించేందుకు ప్రత్యేకంగా 'లేక్ పోలీస్' విభాగాన్ని ఏర్పాటు చేసి ఎందరో ప్రాణాలను కాపాడారు.ప్రజలకు ట్రాఫిక్ సమా చారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రత్యేక ఎఫ్ఎం రేడియో సేవలు, సోషల్ మీడియా వేదికలను వినియోగించారు.

మహిళల భద్రతకు 'షీ టీమ్స్' భరోసా

2014లో సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సీ.వి. ఆనంద్, మహిళలు మరియు యువతులపై వేధింపులను అరికట్టేందుకు 'షీ టీమ్స్' రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. బహిరంగ ప్రదేశాల్లో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి మఫ్టీలో ఉండే ప్రత్యేక ందాలను రంగంలోకి దించారు. నేడు ఈ 'షీ టీమ్స్' విధానం దేశవ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారింది.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం - 'హెచ్-న్యూ'

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ను ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాల గుట్టురట్టు చేయడమే కాకుండా, విద్యాసంస్థల్లో యువతకు అవగాహన కల్పించడంలో ఈ విభాగం అద్భుత విజయాలు సాధించింది. ఈ కఅషికి 2025లో దుబాయ్‌లో జరిగిన 'వరల్డ్ పోలీస్ సమ్మిట్'లో అంతర్జాతీయ అవార్డు లభించింది.

పరిపాలన మరియు ఎన్నికల సంస్కరణలు

కేవలం పోలీసు విభాగంలోనే కాకుండా, ఇతర కీలక శాఖల్లోనూ ఆయన విప్లవాత్మక మార్పులు తెచ్చారు.2016-2018 మధ్య పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా పనిచేసినప్పుడు రేషన్ బి య్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు 'ఈ-పాస్', జీపీఎస్ ట్రాకింగ్, కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి సుమారు రూ. 1,500 కోట్ల మేర ప్రజాధనం ఆదా అయింది. 2014 సాధారణ ఎన్నికల సమయంలో వ్యయ నియంత్రణ నోడల్ అధికారిగా పనిచేస్తూ, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు ఆయన అమలు చేసిన విధానాలు 'బెస్ట్ పోల్ ప్రాక్టీసెస్'గా కేంద్ర ఎన్నికల సంఘం ప్రశంసలు అందుకున్నాయి.ప్రస్తుతం తెలంగాణ డీజీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, పోలీసు స్టేషన్లను మరింత జవాబుదారీగా మార్చేందుకు ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు అధికారులు ప్రజలకు అందుబాటులోఉండాలనే నిబంధనను అమలు చేస్తున్నారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి పోలీసు స్టేషన్‌లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన 'సైబర్ సోల్జర్స్' వ్యవస్థను తీసుకొచ్చి పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నారు.

కమిషనర్‌గా అరుదైన రికార్డు

భారత పోలీసు సర్వీసులో అతికొద్ది మంది అధికారులకు మాత్రమే దక్కే అరుదైన గౌరవం సీ.వి. ఆనంద్ సొంతం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని మూడు అత్యంత కీలకమైన విజయవాడ, సైబరాబాద్, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్లకు కమిషనర్‌గా పనిచేసిన ఏకైక అధికారిగా ఆయన చరిత్ర సఅష్టించారు. కమిషనర్ స్థాయి నుండి రాష్ట్ర అత్యున్నత పోలీసు పదవి అయిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) వరకు ఆయన సాగించిన ప్రస్థానం పరిపాలనా దక్షతకు నిదర్శనం. కమిషనర్‌గా సీ.వి. ఆనంద్ ప్రస్థానం విజయవాడ నగరంతో ప్రారంభ మైంది. రాజకీయంగా, వ్యాపారపరంగా ఎంతో సున్నితమైన విజయవాడలో శాంతిభద్రతలను సమర్థవంతంగా నియంత్రించడంతో పాటు, కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల మన్ననలు పొందారు.2013 నుండి 2016 వరకు ఉమ్మడి సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా (రాచకొండ విభజనకు ముందు) పనిచేసిన కాలం ఆయన కెరీర్‌లో ఒక సువర్ణ అధ్యాయం. వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో భద్రతను కట్టుదిట్టం చేయడానికి లక్షలాది సీసీటీవీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించారు. మహిళల రక్షణ కోసం దేశానికే ఆదర్శంగా నిలిచిన 'షీ టీమ్స్' వ్యవస్థకు శ్రీకారం చుట్టి, సైబరాబాద్‌ను సురక్షిత నగరంగా తీర్చిదిద్దారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి రెండుసార్లు (2021ు2023 మరియు 2024ు2025) పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించడం ఆయన సమర్థతకు నిదర్శనం. మూడు దశాబ్దాల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ సిటీ పోలీసు విభాగాన్ని పునర్వ్యవస్థీకరించి, 7 జోన్లు, 28 డివిజన్లుగా విస్తరించారు. అలాగే తొలిసారిగా మహిళా ఇన్‌స్పెక్టర్లను స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా నియమించి చరిత్ర సఅష్టించారు. అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభంతో పాటు, నగరంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు 'హెచ్-న్యూ' విభాగాన్ని ఏర్పాటు చేసి అంతర్జాతీయప్రశంసలు అందుకున్నారు.కమిషనర్ బాధ్యతలతో పాటు కేంద్ర సర్వీసుల్లో సీఐఎస్ఎఫ్ విమా నాశ్రయాల భద్రతా విభాగం ఐజీగా, నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ డైరెక్టర్‌గా దేశవ్యాప్త గుర్తింపు పొందారు. రాష్ట్రంలో పౌరసరఫరాల కమిషనర్‌గా, అవినీతి నిరోధక శాఖ డీజీగా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా పనిచేసి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. 2025 సెప్టెంబర్‌లో రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి, పోలీసు శాఖ పరిపాలనా పరమైన విధానాల రూపకల్పనలో కీలక భూమిక పోషించారు.మూడున్నర దశాబ్దాల అపార అనుభవం, నిష్కళంకమైన సేవా రికార్డుతో 2026 మే 1న సీ.వి. ఆనంద్ తె లంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బాధ్యతలు స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఏఎస్పీగా మొదలై, మూడు మహానగరాలకు కమిషనర్‌గా పనిచేసి, నేడు రాష్ట్ర పోలీసు దళానికే నాయకత్వం వహిస్తున్న ఆయన ప్రస్థానం యువ అధికారులకు ఒక పాఠ్యపుస్తకం లాంటిది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ప్రతిష్టాత్మక అవార్డులు

మూడు దశాబ్దాలకు పైగా సాగిన విధి నిర్వహణలో సీ.వి. ఆనంద్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నారు

1 వరల్డ్ పోలీస్ సమ్మిట్ అవార్డు (2025): మాదకద్రవ్యాల నియంత్రణకు చేసిన అద్భుత కృషికి గానూ 138 దేశాలతో పోటీపడి దుబాయ్‌లో 'ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కోటిక్స్' అంతర్జాతీయ అవార్డును గెలుచుకున్నారు.

2 అతి ఉత్కృష్ట సేవా పతకం (2023): విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కేంద్ర హోంశాఖ నుండి ఈ పతకం అందుకున్నారు.

3 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం (2017): పోలీసు శాఖలో సుదీర్ఘ, విశిష్ట సేవలకు గానూ 'ప్రె సిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ డిస్టింగ్విష్డ్ సర్వీస్' వరించింది.

4 తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు (2017): పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా సాంకేతిక సంస్కరణలతో ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలు ఆదా చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుతో సత్కరించింది.

5 కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక అవార్డు (2014): సార్వత్రిక ఎన్నికల సమయంలో ధన ప్ర వాహాన్ని కట్టడి చేయడంలో దేశంలోనే అత్యుత్తమ పోల్? విధానాలు (బెస్ట్ పోల్ ప్రాక్టీసెస్) అ మలు చేసినందుకు ఈసీ పురస్కారం లభించింది.

6 ఇండియన్ పోలీస్ మెడల్ (2007): ప్రతిభావంతమైన సేవలకు గానూ 'పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్' అందుకున్నారు.

7 రాష్ట్రపతి శౌర్య పతకం (2002): నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో చూపిన అసమాన ధైర్యసాహసాలకు గుర్తింపుగా 'పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ' వరించింది.

8 ఇతర గౌరవాలు: 1991లో పోలీస్ అకాడమీ శిక్షణలో 'బెస్ట్ ఫైరర్', అథ్లెటిక్స్‌లో బంగారు పతకాలతో పాటు, నేషనల్ ఇ-గవర్నెన్స్ అవార్డు, ఆంత్రిక్ సురక్ష సేవా పతకం కూడా అందుకు న్నారు.

C.V. Anand: The Architect of Reforms!



'SHE Teams': Ensuring Safety for Women

Upon taking charge as the Commissioner of Police for Cyberabad in 2014, C.V. Anand played a pivotal role in conceptualizing and establishing 'SHE Teams,' an initiative designed to curb the harassment of women and young girls. To curb the menace of troublemakers in public spaces, special teams operating in plainclothes were deployed. Today, this 'SHE Teams' model has become a guiding framework for many states across the country.

An Iron Fist against Drugs – 'H-NEW'

During his tenure as the Commissioner of Police for Hyderabad, he established the 'Hyderabad Narcotics Enforcement Wing' (H-NEW) with the goal of making the city drug-free. This unit achieved remarkable success, not only by unmasking international drug syndicates but also by raising awareness among youth in educational institutions. For these efforts, the initiative received an international award at the 'World Police Summit' held in Dubai in 2025.

Administrative and Electoral Reforms

Beyond the police department, he also spearheaded revolutionary changes in other key government sectors. While serving as the Commissioner of the Civil Supplies Department between 2016 and 2018, he implemented 'e-PoS' (electronic Point of Sale) systems, GPS tracking, and command-and-control centers to prevent the illegal diversion of ration rice. This initiative resulted in a saving of approximately ¹ 1,500 crore of public funds for the government. During the 2014 general elections, while serving as the Nodal Officer for Expenditure Monitoring, he implemented measures to curb the illegal transport of cash and liquor—initiatives that were lauded by the Election Commission of India as 'Best Poll Practices.' Currently serving as the Director General of Police (DGP) for Telangana, he has mandated that police officers be available to the public daily between 3:00 PM and 5:00 PM, a move aimed at increasing the accountability of police stations. Furthermore, to combat the rising incidence of cybercrime, he has strengthened policing by introducing a system of specially trained 'Cyber Soldiers' at every police station.

A Rare Record as Commissioner

C.V. Anand holds a distinction achieved by only a handful of officers in the Indian Police Service. He has made history as the only officer to have served as Commissioner of Police for three of the most critical police commissionerates—Vijayawada, Cyberabad, and Hyderabad—across the states of undivided Andhra Pradesh and Telangana. His professional journey, spanning from the rank of Commissioner to the state's highest police position, Director General of Police (DGP), stands as a testament to his administrative acumen. C.V. Anand's tenure as Commissioner began in the city of Vijayawada. In a city as politically and commercially sensitive as Vijayawada, he not only maintained law and order effectively but also earned public acclaim by prioritizing community policing. His tenure as the Commissioner of the undivided Cyberabad Police Commissionerate (prior to the bifurcation that led to the creation of the Rachakonda Commissionerate) from 2013 to 2016 marks a golden chapter in his career. He spearheaded the installation of lakhs of CCTV cameras to bolster security across Hyderabad's rapidly expanding IT corridor. Furthermore, he initiated the 'SHE Teams'—a system for the protection of women that has since become a national model—thereby transforming Cyberabad into a safer city. His appointment as the Commissioner of Police for the state capital, Hyderabad, on two separate occasions (2021–2023 and 2024–2025), further underscores his exceptional competence. For the first time in three decades, the Hyderabad City Police department was reorganized, expanding into 7 zones and 28 divisions. In a historic move, female inspectors were appointed as Station House Officers (SHOs) for the first time. Beyond the launch of a state-of-the-art Integrated Command and Control Center, the establishment of 'H-NEW' (Hyderabad Narcotics Enforcement Wing) to eradicate drug abuse in the city earned international acclaim. In addition to his roles as a Police Commissioner, he gained national recognition through his service in central government positions, including as Inspector General (IG) for Airport Security within the CISF and as Director of the National Industrial Security Academy. During his tenure as Commissioner of Civil Supplies, Director General (DG) of the Anti-Corruption Bureau, and DG of Vigilance and Enforcement, he struck fear into the hearts of those involved in illicit activities. In September 2025, he assumed the role of Special Chief Secretary to the State Home Department, where he played a pivotal role in shaping the administrative policies of the police force. With three and a half decades of extensive experience and an impeccable service record, C.V. Anand took charge as the Director General of Police (DGP) for the State of Telangana on May 1, 2026. His career journey—starting at the field level as an ASP, serving as Commissioner for three major cities, and now leading the state police force—serves as a textbook for young officers.

Prestigious Awards

Throughout his career spanning over three decades, C.V. Anand has received numerous high-level national and international awards:

1 World Police Summit Award (2025): He won the international 'Excellence in Anti-Narcotics' award in Dubai, competing against 138 countries, in recognition of his outstanding efforts in drug control.

2 Ati Utkrisht Seva Padak (2023): This medal was awarded by the Union Ministry of Home Affairs for demonstrating exceptional performance in the line of duty.

3 President's Police Medal for Distinguished Service (2017): Conferred for long and distinguished service within the police department.

4 Telangana Excellence Award (2017): Presented by the State Government for implementing technological reforms during his tenure as Commissioner of the Civil Supplies Department, which resulted in savings of hundreds of crores of rupees for the government?

5 Election Commission of India Special Award (2014): Received from the Election Commission for implementing the 'Best Poll Practices' in the country to curb the flow of illicit money during the general elections.

6 Indian Police Medal (2007): Awarded the 'Police Medal for Meritorious Service' in recognition of his commendable service. 7 President's Police Medal for Gallantry (2002): Awarded in recognition of exceptional courage and bravery displayed in Naxal-affected areas.

8 Other Honors: Recipient of the 'Best Firer' title during Police Academy training in 1991, gold medals in athletics and the National e-Governance Award, and the Antrik Suraksha Seva Padak (Internal Security Service Medal).

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999